తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక :18 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, ఆదివారం జూలై 13, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur








# న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది

- చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి
- కోర్టు తీర్పులపై సమగ్ర అవగాహనతో ఉండాలి
- న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ఇదే ఛాన్స్
- నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్

**హైదరాబాద్,జులై 12(తెలుగు - వెలుగు):** న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం మిగతా2లో...

# సీఎం రేవంత్‌తో మహేంద్ర దేవ్ భేటీ



**హైదరాబాద్,12(తెలుగు - వెలుగు):** సీఎం రేవంత్ రెడ్డిని ప్రధానమంత్రి ఆర్ధిక సలహా మండలి ఛైర్మన్ ఎస్.మహేంద్ర దేవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం నివాసంలో మిగతా2లో...

# కాళేశ్వరంపై కావాలనే దుష్ప్రచారం

- మండిపడ్డ మాజీ మంత్రి హరీష్ రావు



2లో

# ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు

- తుది నివేదిక వచ్చిన తరవాతనే పూర్తి అవగాహన
- మీడియాతో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు



**విశాఖపట్టణం,జులై 12(తెలుగు - వెలుగు):** అహ్మదా బాద్ విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఇచ్చిన ప్రాథమిక నివేదికపై కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందిం చారు. విమాన ప్రమాదంపై అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని విశాఖపట్నంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ అన్నారు. తుది నివేదిక వచ్చేవరకు వేచి చూడాలని సూచిం చారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు-, సిబ్బంది మన దగ్గర ఉన్నారు. వారు పౌర విమానయానానికి వెన్నెముక వంటివారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇలాంటి సమయంలో ఎలాంటి నిర్ధరణకు మిగతా2లో...




# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

- కేంద్ర ఎన్నికల కమిషన్ పరిశీలన

**న్యూఢిల్లీ,జులై 12(తెలుగు - వెలుగు):** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు- తెలుస్తోంది. త్వరలోనే దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ చేపట్టనున్నట్లు- కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు తెలిపారు. ఆగస్టులో ఓటర్ల జాబితా సవరణని ప్రారంభించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తోంది. బీహార్ ఎన్నికల నేపథ్యంలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై ఇప్పటికే మిగతా2లో...

# కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

- కాంగ్రెస్ ప్రభుత్వ చారిత్రక నిర్ణయాలు
- వీటిని అభినందించలేకపోతున్న బిఆర్ఎస్
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**హైదరాబాద్,జులై 12(తెలుగు - వెలుగు):** కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కీలకమైన ఈ నిర్ణ యాలను అభినందించేందుకు కూడా భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌కు మనసు రావడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహి ంచిన మీడియా సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. విపక్షాల తీరుపై విమర్శలు గుప్పించారు. గతంలో ఎన్నో బిల్లుల విషయంలో భారత రాష్ట్ర సమితి.. భారతీయ జనతా పార్టీకి మిగతా2లో...



# కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రచారార్భాటం

- స్కూటీలు, పెళ్లికి లక్ష నగదు, తులం బంగారం ఏవీ
- ప్రభుత్వంపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు

**రంగారెడ్డి,12(తెలుగు - వెలుగు):** ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఎన్నికల ముందు అమ్మాయిలకు స్కూటీలు, పెళ్లికి లక్ష రూ.ల మిగతా2లో...

# ప్రాజెక్టుల సత్వర పూర్తికి చర్యలు

- భూసేకరణ సమస్యలు పరిష్కరించాలి
- అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం



**హైదరాబాద్,జులై 12(తెలుగు - వెలుగు):** నీటిపా రుదల ప్రాజెక్టులకు భూసేకరణ, సహాయ - పునరావాస పనులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా సరైన సమయంలో తగిన నిర్ణయాలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రాజెక్టులకు సంబంధించిన వివిధ అంశాలపై సచివాల యంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహిం చారు. చాలా కాలంగా భూసేకరణలో జాప్యం కారణంగా గడువులోగా పనులు పూర్తికావడం లేదన్నారు. అంచనా వ్యయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వాటిని పరిష్క రించేందుకు భూ యజమానులు తదితరులతో సంప్రదింపులు జరపాలి. పరిహారం, పునరావాస ప్రక్రియను పార దర్శకంగా, సున్నితంగా నిర్వహించాల్సి ఉంటు-ంది. ఆలస్యం చేస్తే ప్రజల నుంచి వ్యతిరేకత పెరగడంతో పాటు- చట్టపరమైన ఇబ్బందులు తలెత్తుతాయి. తద్వారా పనులకు ఆటంకం కలుగుతుంది. జిల్లా స్థాయిలో సమన్వయం ఎంతో ముఖ్యమని.. పనుల పురోగతికి ఆటం కంగా మారిన సమస్యలను పరిష్కరిం చేందుకు కలెక్టర్లతో సమన్వయం మిగతా2లో...

# రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు

- వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**నల్లగొండ,జులై 12(తెలుగు - వెలుగు):** తెలంగాణలో రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చా మని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతు న్నాయని చెప్పుకొచ్చారు. శనివారం నల్లగొండలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణలో 17 ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్‌లు నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు. 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాప్‌కి వెళు తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రాష్ట్రం వాహన సారథిలోకి మిగతా2లో...

# సిఎం రేవంత్‌తో మహేంద్ర దేవ్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ భేటీ- జరిగింది. తెలంగాణను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లే అంశంపై ఇరువురి మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్టు- సమాచారం. సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలన్న విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందన్న ముఖ్యమంత్రి.. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతో పాటు- సేవా రంగం అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా కూడా పాల్గొన్నారు.

# ప్రాథమిక నివేదికపై ఇప్పుడే నిర్ణయం తగదు

(మొదటి పేజీ తరువాయి)

రాకుండా తుది నివేదిక కోసం వేచిచూద్దామని తెలిపారు. గత నెలలో జరిగిన అహ్మదాబాద్- లండన్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో నివేదిక ప్రాథమిక నివేదికను వెల్లడించింది. ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఆఫ్ కావడంతో, ఇంజన్లకు ఇంధన సరఫరా నిలిచిపోయినట్లు తేలింది. అయితే, ఇలా ఎందుకు జరిగిందనే దానిపై మరింత లోతుగా దర్యాప్తు చేయాల్సి ఉంది. ఈ నివేదికపై పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు శనివారం స్పందించారు. దీనిపై మనం ఇప్పుడే ఏలాంటి నిర్ధారణకు రాకూడదని చెప్పారు. మనకు ప్రపంచంలోనే అత్యుత్తమ పైలట్లు-, సిబ్బంది ఉన్నారని తాను నమ్ముతున్నానని, దేశంలో పైలట్లు, సిబ్బంది చేస్తున్న అన్ని ప్రయత్నాలను అభినందిస్తున్నానని చెప్పారు. వారే పౌర విమానయానానికి వెన్నెముక అని చెప్పారు. కాబట్టి మనం ఇప్పుడే ఏ నిర్ణయానికి రాకుండా, తుది నివేదిక కోసం వేచి చూద్ధామని విలేకరులతో అన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద ఎత్తున విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయి. ప్రత్యేక సవరణకు గ్రీన్‌సిగ్నల్ ఇస్తూనే ఈసీకి సుప్రీంకోర్టు కొన్ని సూచనలు చేసింది. బీహార్ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళనాడు తదితర రాష్ట్రాల్లోనూ ఇదే పక్రియను చేపట్టనుందని ప్రచారం జరుగుతోంది. ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లే కాకుండా దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సిద్ధమవుతున్నట్లు- కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఆయా రాష్ట్రాల ఎన్నికల సంఘం అధికారులకు ఇప్పటికే సమాచారం ఇచ్చినట్లు- ఈసీ అధికారులు తెలిపారు. పూర్తిస్థాయి షెడ్యూల్‌ని త్వరలోనే కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

# కాళేశ్వరంపై కావాలనే దుష్ప్రచారం

- మండిపడ్డ మాజీ మంత్రి హరీష్ రావు



సిద్దిపేట,జులై 12(తెలుగు - వెలుగు): కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కావాలనే పదేపదే కాళేశ్వరం కూలిపోయిందని ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం నీటిని ఉపయోగించకుండా పక్కన పెట్టారని అన్నారు. సిద్దిపేటలో 167 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కులు వృథాగా పోతున్నాయి. మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయకసాగర్ నిండిపోతుంది. మేడిగడ్డ కూలితే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నాయని అన్నారు. రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌లు కాళేశ్వరంలో భాగం కావా? ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోయిందని అసత్య ప్రచారం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చపెడితే.. మీరేం చేశారో.. మేమేం చేశామో మాట్లాడుకుందాం అన్నారు. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారు. రెండు పిల్లర్లకు మరమ్మతులు చేస్తే ఆరు నెలల్లో నీళ్లు ఇవ్వొచ్చు. మేం ప్రశ్నించడంతోనే కల్వకుర్తి మోటార్లు ఆన్ చేశారు. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇచ్చారు. ఓట్లకు ఓట్లకు మధ్య మీరు రైతుభరోసా ఇస్తున్నారు. రైతుభరోసాను ఎలా కోత పెడదామనే చూస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు.

# కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

మద్దతు ఇచ్చింది. బీసీలకు మేలు జరిగే నిర్ణయంపై మాత్రం కేసీఆర్ నోరు విప్పడం లేదు. కడుపునిండా విషం పెట్టుకొని కౌగిలించుకొన్నట్లుగా విపక్షాల ధోరణి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై ఏనాడూ దృష్టి పెట్టలేదు. మేం సాధించిన రిజర్వేషన్ల పెంపును.. కవిత తన విజయంగా చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. బీసీ రిజర్వేషన్ల పెంపు పక్రియను మేము చేపట్టినప్పుడు కవిత జైలులో ఉన్నారు. తిహాడ్ జైలులో ఉన్న కవిత బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎప్పుడు పోరాటం చేశారో చెప్పాలి. ఆమె మాటలు విని తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది. కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా? అని ఎద్దేవా చేశారు. ఇదిలావుంటే మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా ఎందుకు మార్చారో భారత రాష్ట్ర సమితి నేతలు చెప్పాలని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు.ఆయన మీడియాతో మాట్లాడారు. చర్చకు రాకుండా సీఎంని ఎం దుకు దూషిస్తున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీలో అర్థవంతమైన చర్చ జరగాలని ప్రజలు ఆశిస్తు న్నారని తెలిపారు. నీటిపారుదల శాఖ గురించి తాము మాట్లాడుతుంటే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రచారార్భాటం

(మొదటి పేజీ తరువాయి)

నగదు, తులం బంగారం ఇస్తామని చేసిన హామీల్లో ఏ ఒక్కదాన్ని కూడా ఈ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, తెలంగాణ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను టార్గెట్ చేసిన ఆమె, ఈ ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడం కంటే ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోందని ఆరోపించారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి తరచూ వెళ్లే వ్యక్తిగా, రాష్ట్రానికి తక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ-లు మొత్తం కాంగ్రెస్ కార్యకర్తలతోనే నిండి ఉన్నాయని ఆరోపించిన కవిత, సీఎం సొంత జిల్లా అయిన మహబూబ్ నగర్‌లో అంబులెన్సులకు డీజిల్ లేక అస్తవ్యస్త పరిస్థితులు నెలకొన్నాయని మండిపడ్డారు.రేషన్ షాపుల్లో పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో 50 శాతం వరకు నాణ్యతలేని దొడ్డుబియ్యమే ఉండటం దారుణమని వ్యాఖ్యానించిన ఆమె, దీనిని ఆధారాలతో నిరూపిస్తామని చెప్పారు. మరోవైపు ఉచిత బస్సు ప్రయాణాల పేరుతో గ్రామాలకు వెళ్లే బస్సులను తక్కువ చేశారని, ఫ్రీ పథకాలు అందిస్తామనే చెప్పి సేవలు కట్ చేసిన దారుణ పాలన ఇది అని విమర్శించారు. ఇప్పటికే ఈ ప్రభుత్వం రెండు లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని కూడా ఆమె ఆరోపించారు. ఇది పనిచేసే ప్రభుత్వం కాదు... ప్రజలే వెంటే ఉండి పని చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని హేళన చేసిన కవిత, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.


# న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది

(మొదటి పేజీ తరువాయి)

న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ-లో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ నల్సార్ యూని వర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ.. న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాల్సి ఉందన్నారు. కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలమన్నారు. మెంటార్‌షిప్‌ను ఒక బాధ్యతగా భావించాలన్నారు. జస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో యువ న్యాయ వాదులకు, న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన, మన దేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోంది. ఇలాంటి సమయంలో, న్యాయ వాదులు, న్యాయ సేవలో ఉన్న వారు 'ఎవరేం చెబుతు న్నారు' అనే విషయాన్ని క్షుణ్ణంగా వినడం చాలా ముఖ్యం అన్నారు. న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించే సమయం ఆసన్నమైంది. సరైన పద్ధతిలో దాన్ని వినియోగించుకుంటే, ఇది తీర్పులను వేగంగా ఇవ్వడంలో దోహదపడుతుందని సీజేఐ పేర్కొన్నారు. విద్యార్థులు, వారి కుటుంబాలు విదేశీ డిగ్రీల కోసం ఆర్థికంగా భారమవ్వకూడదని హెచ్చరించిన ఆయన, మన దేశంలోనే నాణ్యమైన న్యాయ విద్య ఉంది. విదేశీ డిగ్రీల వల్ల మన టాలెంట్ పెరుగుతుందనుకోవడం తప్పు. మన టాలెంట్ మన పనితనంతో నిరూపించుకోవాలి. ఫారిన్ డిగ్రీల కోసమే కుటుంబాలను అప్పుల పాలుచేయడం అవసరం లేదని చెప్పారు. మనం ఏ పని చేస్తున్నా, అది ఎంత మనసు పెట్టి చేస్తున్నాం అనేది ముఖ్యం. న్యాయ రంగంలో విశ్వాసం, నిబద్ధత, , ప్రజల సేవకే ముఖ్య ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన యువ న్యాయవాదులకు సందేశమిచ్చారు. ఈ స్నాతకోత్సవం సందర్భంగా డిగ్రీలు అందుకున్న విద్యార్థులు, వారి కుటుంబాల్లో ఉత్సాహం కనిపించింది. ముఖ్య అతిథుల ప్రసంగాలు యువతలో ఆశాభావాన్ని పెంపొందించాయి. నల్సార్ యూనివర్సిటీ- తన స్థాయిని నిరూపించుకుంటూ న్యాయవిద్యా రంగంలో దేశానికి ప్రతిభావంతులైన న్యాయవాదులను అందించడంలో ముందుండు తుందని చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ పేర్కొన్నారు.

# బిసిలను మరోమారు మోసం చేస్తున్న రేవంత్

- రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండగా ఆర్డినెన్స్ చెల్లదు
- ఎన్నికలు త్వరగా ముగించాలనే ఆర్డినెన్స్ ప్రతిపాదన
- బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు



న్యూఢిల్లీ,జులై 12(తెలుగు - వెలుగు): బీసీలని ముఖ్యమంత్రి మరోసారి మోసం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో తీర్మానం చేయడం అంటే బీసీలను మరోసారి మోసగించడమేనని విమర్శించారు. శనివారం ఢిల్లీలో లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఆ బిల్లుపై ఏమి తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఉన్న మతలబు ఏంటని ప్రశ్నించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిలపెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటి వరకు నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో బీసీ డిక్లరేషన్‌కు సంబంధించిన కనీస ప్రస్తావన ఎందుకు చేయలేదని నిలదీశారు. సెప్టెంబర్‌లోపు బీసీ రిజర్వేషన్లను తేల్చాలని తెలంగాణ హై కోర్టు ఆదేశించిందని.. కాబట్టే ఎన్నికలు త్వరగా నిర్వహించి మరోసారి బీసీలని మోసం చేయడానికే రేవంత్‌రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని విమర్శించారు. రాష్ట్రపతి దగ్గర 42శాతం రిజర్వేషన్‌లకు సంబంధించిన బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తే.. ఆ బిల్లుకి గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సర్కార్‌కి కనీస ఇంగిత జ్ఞానం లేదని, బీసీల జీవితాలతో చెలగాటం ఆడుతూ వారిని రాజకీయ అస్త్రాలుగా మార్చుకునే ప్రయత్నం చేస్తోందని లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి పూర్తి స్వేచ్ఛ ఆయా రాష్ట్రాలకు ఉందని నొక్కిచెప్పారు. రిజర్వేషన్లు కల్పించేందుకు ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు- చేసి రాష్ట్రంలో ఏ కులానికి సంబంధించిన జనాభా ఎంత ఉందో లెక్కలు తెలిస్తే న్యాయస్థానాల్లో వాదన నిలబడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. రిజర్వేషన్లలో వివిధ కులాలకు సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు. కులాలకు సంబంధించిన జనాభా ప్రామాణిక గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాదన నిలబడే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు- చేసిన బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలో కమిషన్ బాధ్యతలను ఎందుకు సరిగ్గా నిర్వర్తించలేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వివిధ కులాలకు సంబంధించిన ప్రామాణిక గణాంకాలు వెంటనే విడుదల చేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. 2021లో వికాస్ కిషన్‌రావు వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కేసులో స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు- బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించినప్పుడు 50 శాతానికి మించకూడదనే నిబంధనను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పాటించిందా అని నిలదీశారు. బీఆర్ఎస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు రిజర్వేషన్ల పేరుతో బీసీలను గతంలో వంచించాయని మండిపడ్డారు. ఇప్పుడు ఇదేవిధంగా రేవంత్‌రెడ్డి బీసీలను దగా చేసి ఓట్లు- దండుకొనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

# నేడు ఉజ్జయిని మహంకాళి బోనాలు

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- నేడు పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం రేవంత్



హైదరాబాద్,12(తెలుగు - వెలుగు): తెలంగాణలో బోనాల జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. ఇప్పటికే గోల్కొండ బోనాలు ముగియగా సికింద్రాబాద్ లష్కర్ బోనాల జాతర నిర్వహించేందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు- పూర్తి చేశారు. ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిన మహంకాళి బోనాలు జరగనున్నాయి. ప్రభుత్వం తరపున సీఎం రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించ నున్నారు. లక్షలాదిమంది భక్తులు తరలి వచ్చే అవకాశంతో అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేస్తోంది ప్రభుత్వం. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటోంది. ఆదివారం మహంకాళి బోనాలకు ఉదయం 4.10 బ్రహ్మ ముహూర్తంలో అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరుగుతాయి. ఆలయ ధర్మకర్త కుటుంబం నుంచి అమ్మవారికి తొలి బోనం సమర్పించనున్నారు. సోమవారం రోజు రంగం భవిష్యవాణితో పాటు- అమ్మవారి అంబారి ఊరేగింపు, ఆదివారంరాత్రి, సోమవారం రాత్రి అమ్మవారి ఫలహార బండ్ల ఊరేగింపు ఉంటుంది. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తుల కోసం 6 క్యూలైన్ లు ఏర్పాటు- చేశారు భక్తులు. బాట షోరూం నుంచి 2 , రాంగోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ నుంచి 2, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి 2 క్యూలైన్లు ఉన్నాయి. క్యూ లైన్ లో 16 మీటర్లకు ఒక ఎమర్జెన్సీ గేట్ ఏర్పాటు- చేశారు. భారీ పోలీస్ బందోబస్తుతో పాటు 70 సీసీటీ-వి కెమెరాల నడుమ బోనాల జాతర జరగనుంది. భక్తులకు ఇబ్బంది కలగకుండా, మొబైల్ వాష్ రూమ్స్ ఏర్పాటు చేశారు. ఉదయం వేళల్లో రద్దీ ఉంటుంది కాబట్టి జోగినిలు, శివశక్తులకు దర్శనం చేసుకునేందుకు స్పెషల్ టైం కేటాయించారు. శివ శక్తులు, జోగినిల కోసం మధ్యాహ్నం 2గంటల నుంచి 4 గంటల వరకు సమయం కేటాయించారు.

# ప్రాజెక్టుల సత్వర పూర్తికి చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవాలన్నారు. ప్రతి స్థాయిలోనూ పనులు సాఫీగా జరగాలని స్పష్టం చేశారు. జిల్లాల వారీగా ప్రాజెక్టుల స్థితిగతులపై ఆరాతీసిన మంత్రి ఉత్తమ్.. ముఖ్యమైన సమస్యలను గుర్తించారు. వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ, దీర్ఘకాలిక ఆర్థిక భద్రతకు ప్రాజెక్టులు ఎంతో ముఖ్యమన్నారు. కరవు ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు అందించే కీలకమైన పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్ ప్రాజెక్టుల పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి. కాలువ లైనింగ్ మొదలు సొరంగాల వరకు ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఉత్తమ్ ఆదేశించారు.

# రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు

(మొదటి పేజీ తరువాయి)



ఎంట్రీ- అయిందని చెప్పారు. వాహనాల ఫిట్‌నెస్, పొల్యూషన్ అన్నీ వాహన సారథిలో చూసుకోవచ్చని తెలిపారు. ఏఐ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇచ్చేలా చేస్తున్నామని అన్నారు. యాక్సిడెంట్‌లు చేస్తే లైసెన్స్‌లు వెంటనే రద్దు చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆటోమేటిక్ - టె-స్టింగ్ స్టేషన్, స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకువచ్చామని నొక్కిచెప్పారు. డ్రైవింగ్ -ట్రైనింగ్ సెంటర్లు వస్తున్నాయని... అక్కడ -ట్రైనింగ్ తీసుకున్న తర్వాతనే లైసెన్స్‌లు వస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో రూ.8 కోట్లతో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇది తెలంగాణలోనే రెండవ ఆ-ూ సెంటర్ అని ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడంలో పొన్నం ప్రభాకర్ కేబినెట్‌లో కొట్లాడారని గుర్తుచేశారు. నిజాం కాలంలో మొదటి డిపో నార్కెట్‌పల్లి అని ఇప్పుడు 60 బస్సులు ఉన్నాయని.. ఇంకో 20 బస్సులు కావాలని సూచించారు. నల్లగొండ డిపోను నూతనంగా నిర్మించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## పాలమూరులో సుపరిపాలనలో తొలి అడుగు

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తన పాలనను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలో సాధించిన విజయాలు, సంక్షేమం, చేపట్టిన అభివృద్ధి పనులు ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి కర్ర పత్రాలను అందించి ప్రజలకు వివరించారు .శనివారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పాలమూరులో రూ.8 కోట్ల 86 లక్షలతో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు ఎమ్మెల్యే నల్లమిల్లి, మనోజ్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్తి సత్యనారాయణ రెడ్డి, సత్తి దేవదానరెడ్డి, సర్పంచ్ గొల్లు హేమ తులసి (కుతుకులూరు),నల్లమిల్లి శేషారత్నం,ఎన్ ఆర్ కె ప్రసాద్ రెడ్డి,ఓగిరెడ్డి సత్తి బాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ప్రభుత్వ దవాఖానలో నాణ్యమైన వైద్యం అందాలి



మహబూబాబాద్ నియోజక వర్గంలో పేదలకు ప్రభుత్వ దవాఖానలో నాణ్యమైన వైద్యం అందాలని వారికి మారుమూల పట్టణానికి రావడానికి ఇబ్బందులు పడుతున్నారు అని పేద ప్రజల సౌకర్యర్థం నెల్లికుదురు మండల కేంద్రంలో ప్రైమరీ హెల్త్ సెంటర్ ను 30 పడకల దవాఖానగా అప్ గ్రేడ్ చేయాలని,మరియు గూడూరు మండల కేంద్రంలో 30 పడకల దవాఖానను 50 పడకల దవాఖాన గా తీర్చిదిద్ది పేదలకు మెరుగైన వైద్యం అందించాలని గౌరవ మంత్రి వర్యులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు వినతి పత్రం అందజేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా "భూక్య మురళీ నాయక్.. దానికి సానుకూలంగా స్పందించినా మంత్రి గారు వీలైనంత త్వరగా చేస్తామని హామీ ఇచ్చారు.....


## ఆల్విన్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్...



**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తత్రయ కాలనీ సాయిబాబా టెంపుల్ వద్ద నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివరాజ్ గౌడ్, బ్రహ్మానంద గౌడ్, పి.ఎల్ ప్రసాద్, పోశెట్టిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లోడె మల్లేష్ మనవడి మొదటి పుట్టినరోజు వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 12:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో శనివారం రోజు మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు లోడె మల్లేష్ మనవడు దేవాన్ష్ మొదటి పుట్టిన రోజు వేడుకలకు హాజరై ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు శ్రీకాంత్ కృషి అభినందనీయం: డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి



**తెలుగు - వెలుగు తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** పర్యావరణ పరిరక్షణ, సహజ పర్యావరణాన్ని రక్షించడం, కాలుష్యాన్ని నివారించడం, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడం వలన సమాజ అభ్యున్నతికి దోహదపడుతుందని పెదపూడి డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యన్నారాయణరెడ్డి అన్నారు. శనివారం కాండ్రేగుల గ్రామపంచాయతీ ఆవరణ, వెనుక ఉన్న స్థలాల్లో(తనది కాని స్థలంలో)తన సొంత పెట్టుబడితో ఔషధ మొక్కలు, పూల మొక్కలు,ఇతర మొక్కలు వర్మీ కంపోస్ట్ ద్వారా పెంచి ఫల సాయం గ్రామపంచాయతీ సిబ్బందికి, వెల్నెస్ సెంటర్కు వల్లూరి చినబాబు(శ్రీకాంత్) అందించడం పట్ల డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ఎన్ రెడ్డి, పంచాయతీ ఇంచార్జ్ ఈవో చంద్రకళ శ్రీకాంత్ ను అభినందించారు. ఈ సందర్భంగా ప్రకృతి సిద్ధంగా తయారుచేసిన పూల బొకే తో శ్రీకాంత్ ను సత్కరించారు. ఇంకా అవసరమైనటువంటి మొక్కలు సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ ఎంపీడీవో చెప్పారు.


## బీసీ వర్గాల అభ్యున్నతి,ఆకాంక్షలకు చిరునామా కాంగ్రెస్ పార్టీ

- కప్పాటి పాండురంగా రెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** బిసి ల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పాటుపడుతుందని పాండురంగారెడ్డి అన్నారు. శనివారం విలేఖరుల తో పాండురంగా రెడ్డి మాట్లాడుతూ..సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అనే విషయం నాడు మర్రి చెన్నారెడ్డి నేడు రేవంత్ రెడ్డిలు నిరూపించారు, వారి నిర్ణయం, కాంగ్రెస్ అభిమతం చరిత్రలో నిలిచిపోయే నిర్ణయాలు అని అన్నారు.ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి కులగణతో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ హామీ అమలుచేసి బీసీ వర్గాల ఆశయాలకు న్యాయం చేస్తూ 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కాబినెట్ నిర్ణయం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ కోటాకు అమోదం చారిత్రాత్మక నిర్ణయం దేశంలో ఎక్కడ లేనివిధంగా బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం. 2018 పంచాయతీరాజ్ చట్టం సవరణ చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.రిజర్వేషన్ల అమలును జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యారోపనలు ప్రజలు పట్టించుకోరని బడుగులపై ప్రేముంటే ఇప్పటికైనా ప్రభుత్వానికి సహకరించాలని పాండురంగా రెడ్డి అన్నారు.కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

## ట్రాన్స్ జెండర్లు సమస్యల కోసం సంఘంగా ఏర్పడండి: వి ఆర్ కె పాపన్న గౌడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పదిమంది ట్రాన్స్ జెండర్ లను గుర్తించి ఒక సంఘంగా ఏర్పడాలని తద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని మూసాపేట్ కూకట్పల్లి సర్కిల్ జిహెచ్ఎంసి సిఓ విఆర్కే వి.ఆర్.కె పాపన్న గౌడ్ పేర్కొన్నారు.సర్వేలో భాగంగా పాపన్న గౌడ్ కూకట్పల్లిలోని ఒక ట్రాన్స్ జెండర్ నీ పరిచయం చేసుకుని వివరాలు నమోదు చేసు కున్నారు. రాజమండ్రి నుంచి వచ్చిన ట్రాన్స్ జెండర్ హన్సిత హైదరాబాదులోని కూకట్పల్లిలో ఉంటున్నారు. కూకట్పల్లి ప్రాంతంలో వీరు తరచుగా అక్కడక్కడ తిరుగుతూ వ్యాపారస్తుల దగ్గర డబ్బులు అడుగుతూ జీవనం కొనసాగిస్తునట్లు గుర్తించారు. వీరు ప్రధానంగా ఒక ఐదుగురు నుండి ఆరు మంది బృందంగా కలిసి నివాసం ఏర్పాటు చేసుకుని నివసిస్తారనీ గుర్తించారు. వీరు బయటకి ఎక్కడైనా వెళ్ళిన ముగ్గురు నుండి నలుగురు బృందాంగానే వెళ్తా ఉంటారనీ వీరు ఎక్కువగా రైల్వే స్టేషన్స్ దగ్గర దూర ప్రయాణాలు చేస్తారని ఈ ప్రయాణంలోనే ప్రయాణికుల దగ్గర డబ్బులు అడుగుతూ జీవనం కొనసాగిస్తార నీ పాపయ్య గౌడ్ తెలియజేశారు. సర్వే ఉద్దేశం వివరించగా పదిమంది ట్రాన్స్ జెండర్ లను గుర్తించి ఒక సంఘంగా ఏర్పడాలని తెలియజేసి వారి దగ్గర ఉన్న ఫోన్ నెంబర్ తీసుకోవడం జరిగిందనీ పాపన్న గౌడ్ తెలియజేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసిన రాష్ట్ర బీసీ నాయకులు తెల్ల హరికృష్ణ



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి తీర్మానించడంపై హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో వివిధ సంఘాల బీసీ నాయకులు కలిసి చేసిన పోరాట ఫలితమే అని కోనియాడుతూ సంబంధిత చట్ట సవరణకు ఆర్డినెన్స్ జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెల్ల హరికృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు.

## జిల్లా అధ్యక్షురాలిగా షాద్ నగర్ పంతులమ్మ..

- రాష్ట్రీయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షురాలుగా అనురాధ
- ప్రధాన కార్యదర్శిగా రాఘవేంద్ర చారి..
- చిత్తశుద్ధితో పనిచేస్తాం: అధ్యక్ష, కార్యదర్శులు



**షాద్ నగర్ :** హిందీ పండితురాలిగా, ఉపాధ్యాయులను చైతన్యపరిచే కోఆర్డినేటర్ గా జిల్లా వ్యాప్తంగా పేరు ఉన్న హిందీ పండిట్ పి. అనురాధ రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. నందిగామ మండలంలోని నర్సప్పగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈమె ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ దార్ల రాఘవేంద్ర చారి ఎన్నికయ్యారు. ఈయన ఫరూక్ నగర్ ఉర్దూ మీడియంలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర శాఖ తమ విచక్షణ అధికారాలను ఉపయోగించి అడ్ హక్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా వీరిని ఎంపిక చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు చింతకుంట జగదీష్, ప్రధాన కార్యదర్శి ములకనూరి శంకర్ వీరిని ఎంపిక చేశారు. వీరితోపాటు గౌరవ అధ్యక్షుడు, గౌరవ సలహాదారు, ఉపాధ్యక్షులు, కోశాధికారి తదితర ఎంపికలు కూడా జరిగాయి. తెలంగాణ రాష్ట్రంలో శాఖను మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర, అధ్యక్ష కార్యదర్శులు నూతనంగా ఎంపికైన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను కోరారు.

## దుప్పలపూడిలో విద్యార్థినులకు సైకిళ్ళు పంపిణీ









**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** విద్యార్థినులకు అందించిన సైకిల్ ద్వారా పాఠశాలలకు వెళ్లి చక్కటి చదువులు చదివి తల్లిదండ్రులు,గ్రామానికి ఆదర్శవంతంగా నిలవాలని మాజీ మంత్రులు వేణుగోపాలకృష్ణ, తానేటి వనిత, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి(అనపర్తి), తలారి వెంకటరావు (గోపాలపురం) అన్నారు. శనివారం అనపర్తి మండలం దుప్పలపూడి గ్రామ సర్పంచ్ వల్లభశెట్టి శివ పద్మిని రామ సతీష్ గృహ ఆవరణలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థినులకు వైయస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ, మాజీ మంత్రి తానేటి వనిత, పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, తలారి వెంకటరావు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, నల్లమిల్లి మురళి మోహన్ బాలకృష్ణారెడ్డి, ఎంపీటీసీ కొండేటి భీమేష్, వైస్ ఎంపీపీ కర్రి ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.

## నా కూతురు మహేశ్వరీ ప్రాణాలు కాపాడండనీ, జింకల మంజుల బాలయ్య అనే దంపతుల ఆవేదన



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 12 బంట్వారం:** మండలం సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన జింకల మంజుల బాలయ్య దంపతుల కూతురు, మహేశ్వరీ కి రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యి, గచ్చిబౌలి లోని కాంటీ నెంటల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది, ఇప్పటి వరకు 5 లక్షల వరకు ఖర్చు అయ్యింది. మంజుల బాలయ్య దంపతులది,పేద కుటుంబం, రెక్కాడితే కానీ డొక్కాడని సంసారం. రోజు కూలీ పని చేసుకొని బ్రతుకుతున్నారు, ఇలాంటి సందర్బంలో వాళ్ళ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. వాళ్ళ కూతురు మహేశ్వరీ కి రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యి, ప్రాణ పాయా స్థితిలో వుంది.ఇట్టి విషయం తెలుసుకున్న భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు, మహేశ్వరీ కుటుంబ సభ్యులను పరామర్శించి యోగ క్షేమాలు తెలుసుకొని,వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కావున దయచేసి, ఎమ్మెల్యే లు కానీ, ఎంపీ లు కానీ, రాజకీయ నాయకులు కానీ, ఉద్యోగులు కానీ, ప్రజా సంఘాలు కానీ, యూవజన సంఘాలు కానీ, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, జడ్పీటీసీ లు, ప్రజా ప్రతినిధులు కానీ, ఈ కుటుంబ సభ్యులపై దయతలిచి, స్పందించి, మీకు తోచినంత ఆర్థిక సహాయం అందించ గలరని వేడుకుంటున్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# వాడు చెప్పుడు సరే.. మనం వినుడు సరే

- సన్న బియ్యం లో 50% నూకలే
- సీఎం తీరు బస్తీమే సవాల్.. తెల్లారితే పరార్
- అమ్మ ఒడి వాహనానికి డీజిల్ పోయలేని దౌర్భాగ్యం
- మహాలక్ష్మి పథకం అమలు చేయకపోతే "మహిళా ఉద్యమమే"
- జాగృతి అధినేత్రి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- షాద్ నగర్ పర్యటనలో రేవంత్ సర్కార్ పై ఫైర్
- కాకునూరులో మహాలక్ష్మి పథకం అమలు కోసం పోస్ట్ కార్డు ఉద్యమానికి శ్రీకారం
- సోనియాగాంధీకి స్వయంగా పోస్ట్ కార్డు పంపించిన కవిత
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించండి
- పాలమూరు ప్రాజెక్టు పనులు 90% పూర్తి చేసిన కేసీఆర్
- పైసా అప్పు పుట్టడం లేదని తెలంగాణ ఇజ్జత్ తీస్తున్న రేవంత్ రెడ్డి
- కాకునూరు, వేములనర్వలో ఎమ్మెల్సీ కవితకు అభిమానుల భారీ స్వాగతం





**షాద్ నగర్:** మహిళలు మహాలక్ష్మిలని ప్రతినెల 2500 ఇస్తానని ఇవ్వలే.. కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఇస్తానని ఇవ్వలే.. ఉచిత బస్సులను బస్సులు తగ్గించిండు.. విద్యార్థులకు స్కూటీలు కొనిస్తామని మోసం చేసిండు.. సన్నబియ్యంలో 50% నూకలే .. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే అమ్మ ఒడి వాహనాలకు డీజిల్ పోయలేని దౌర్భాగ్య పరిస్థితి.. పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం పనులు చేపట్టకుండా నిర్లక్ష్యం.. విద్యార్థులకు స్కూటీ ఇస్తానని మోసం.. పేదోడి గుడిసెను హైడ్రాతో కూల్చుతారు.. పెద్దోడి ఇంటికి కాపలా ఉంటారు.. ఏమన్నా అంటే.. రాష్ట్ర అభివృద్ధికి పైసా అప్పు పుట్టడం లేదని తెలంగాణ ఇజ్జత్ తీస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనకు అవసరమా వచ్చే స్థానిక ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించండి అంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ, జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత ప్రజలకు పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కిశంపేట మండలం వేముల నర్వ, కాకునూరు గ్రామాల్లో కవిత పర్యటించారు. మండలంలోని కాకునూరు గ్రామంలో మహాలక్ష్మి పథకం అమలు కోసం కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి పోస్టు కార్డు ఉద్యమానికి ఈ సందర్భంగా శ్రీకారం చుట్టారు. కాకులూరు గ్రామంలో మహిళల చేత మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా ప్రతినెల రూ.2500 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వారి చేత కార్డులను పోస్టు బాక్స్ లో వేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో హామీలను ప్రజలకు ఇచ్చారని తప్పుడు వాగ్దానాలతో గద్దెనెక్కారని విమర్శించారు. రేవంత్ రెడ్డి తెలంగాణకు తక్కువ ఢిల్లీకి ఎక్కువని రాష్ట్ర పాలన వదిలేసి ఢిల్లీలో అధిష్టానం చుట్టూ తన కృషి కాపాడుకోవడానికి విమానాల్లో ఎక్కువగా తిరుగుతుంటారని కవిత ఎద్దేవా చేశారు. **వాడు చెప్పుడు సరే..**వాడు చప్పుడు సరే మనం వినుడు సరే అన్నట్టు రేవంత్ రెడ్డి సర్కార్ పాలన మారిందని ఎమ్మెల్సీ కవిత విమర్శలు గుప్పించారు. గత ఎన్నికల సందర్భంగా మహిళలకు ప్రతినెల మహాలక్ష్మి పథకం ద్వారా 2500 రూపాయలు ఇస్తానని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. ఒక కాకులూరు గ్రామంలోని 1100 మహిళలు ఉన్నారని ప్రభుత్వం వచ్చి 18 నెలల కాలంలో వారికి కనీసం నెలకు 2500 రూపాయలు చొప్పున 5 కోట్ల రూపాయలు ఈ గ్రామానికి బకాయి ఉన్నాడని కవిత లెక్కలు వేసి మరియు వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కళ్యాణ లక్ష్మి కోసం ఒక లక్షతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి ఆహామీ నిలబెట్టుకోలేదని విమర్శించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి అమ్మకు అన్నం పెట్టని వాడు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా అన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. పొద్దున లేస్తే కేసీఆర్ను రాజకీయంగా తిట్టడం తప్ప అభివృద్ధి చేతకాని రేవంత్ రెడ్డిని ఏమనాలని కవిత ప్రశ్నించారు. సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే అమ్మ ఒడి వాహనానికి డీజిల్ పోయలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని మీడియాలో అమ్మఒడి వాహనాన్ని నెట్టుకుంటూ వెళ్లిన వార్తలు పత్రికల్లో చదివానని విచారం వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్ లకే రేవంత్ రెడ్డి సర్కార్ ఉద్యోగాలు భర్తీ చేసిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి పైసా అప్పు పుట్టడం లేదని తెలంగాణ రాష్ట్ర పరువు తీస్తున్నాడని కవిత విమర్శించారు. మూడు నెలల నుండి గ్రామాల్లో పింఛన్లు రాక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 2000 పింఛను 4000 ఇస్తానని చెప్పి మోసం చేశాడని ఆరోపించారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులు సరైన సదుపాయాలు లేక చనిపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఇంత దారుణం ఎక్కడా చూడలేదని ఆమె అన్నారు. రేవంత్ రెడ్డి అప్పు పుట్టకపోతే కేసీఆర్ మాదిరిగా ఆయన చేసిన పనులేని అనుసరించి చేయవచ్చని ఆయన కొత్తగా చేసేది ఏమీ ఉండదని అన్నారు. **బస్తీమే సవాల్.. తెల్లారితే పరార్** తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయ్యాక పేదోళ్ల గుడిసెలను కూల్చడానికి బుల్లోజర్లు వస్తున్నాయని, పెద్దోడి ఇంటికి మాత్రం రక్షణ ఏర్పాటు చేశారని కవిత ఘాటుగా విమర్శించారు. హైడ్రా పై చర్చించుదామంటే బస్తీమే సవాల్ అని అంటాడని తెల్లారితే పరార్ అవుతాడంటూ ఎద్దేవా చేశారు. **స్థానిక సంస్థల్లో బుద్ధి చెప్పండి** రాబోయే స్థానిక ప్రాదేశిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కవిత పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ బరాబర్ అడిగి తీరుతామని పాటల రూపంలో కూడా ప్రశ్నిస్తామని కవిత అన్నారు. కాకునూరు గ్రామానికి చెందిన అక్కమ్మ రాములమ్మలు పాడిన జానపదాల ద్వారా ప్రతి గ్రామంలో కాంగ్రెస్ హామీలను ప్రశ్నించుదామని రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వస్తే నిలదీయాలని కవిత సూచించారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయొద్దని మరోసారి మోసపోతారని ఆమె అన్నారు **దమ్ముంటే పది బస్సులు వేయండి**మహిళలకు ఉచిత బస్సుల పేరిట రేవంత్ సర్కార్ ప్రజలకు అనేక ఇబ్బందులు సృష్టించిందని కవిత అన్నారు. గతంలో కాకునూరు గ్రామానికి ఉదయం సాయంత్రం రెండు పూటల బస్సులు వచ్చేవని కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఐదు బస్సులు బస్సులు వచ్చేవమన్నారు. ఇప్పుడు ఉచిత బస్సు అయ్యాక బస్సులేకుండా అయ్యాయని మహిళల సంగతి సరే కానీ ఇక మగాళ్ల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని డబ్బులు పెట్టి నిలబడి ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. డబ్బులు పెట్టి బస్సులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని కనీసం గ్రామానికి 10 బస్సులైనా ఇవ్వాలని తాను కోరుకుంటున్నానని దీనికి మద్దతుగా చేతులు లేపాలని గ్రామస్తులను కోరారు. రాష్ట్రవ్యాప్తంగా బస్సుల సంఖ్య పెంచకపోతే తగిన గుణపాఠం నేర్పిస్తామని హెచ్చరించారు. తన వీరాభిమానులు సీమ రమేష్, గంద్రాతి జగదీష్ తదితరుల ఆహ్వానం మేరకు తను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. **ఇయ్యాల శనివారం బొక్క ముట్టను** మా సీమ రమేష్ కాకునూరు గ్రామంలో కంట్రీ చికెన్ బాగుంటుంది అక్క అని చెప్పిండు.. నేను కూడా తిందాం అనుకున్నాను కానీ ఇయ్యాల శనివారం మాంసం, బొక్క ముట్టను అంటూ సభలో నవ్వులు కురిపించారు. గ్రామీణులను ఆకట్టుకునే విధంగా కొంత కెసిఆర్ ను పోలి ఆమె ప్రసంగించారు. కాకునూరు గ్రామంలో నాటు కోళు బాగా రుచిగా ఉంటాయని చెప్పారని శనివారం కాబట్టి మరోసారి ట్రై చేద్దామని ప్రస్తుతానికి రమేష్ ఇంట్లో పప్పన్నం తింటా అని కవిత పేర్కొన్నారు. కాసేపు తనదైన స్టైల్ లో కవిత ప్రభుత్వంపై పంచులు వేస్తూ జనని నవ్విస్తూ ప్రసంగం సాగించారు..

## కూకట్పల్లి ఎమ్మెల్యేను, బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు లను కలిసిన కాపు సంఘం నేతలు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం కాపు సంఘం నేతలు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావుని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావును శాలువాతో కాపు సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే కృష్ణారావు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ లోగోను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం కాపు సంఘం నేతలు కూకట్పల్లి నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి మాధవరం కాంతారావును ఆయన నివాసంలో కలిశారు. కాంతారావు నూతన కమిటీ సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## రాంపల్లి భాస్కర్ గౌడ్ మృతదేహానికి నివాళులర్పించిన తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై 12:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాంపల్లి భాస్కర్ గౌడ్ మరణిం చగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఇతర మంత్రులకు పాలాభిషేకం చేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపేట వేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆశయసాధనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం అభినందనీయం అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంపై మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి నివాసంలో రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్, బట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ ల చిత్రపటాలకు బండిరమేష్ తో పాటు పార్టీ నాయకులు పరమేశ్వర్ రెడ్డి, నర్సారెడ్డి, భూపతిరెడ్డి ,తదితరులు పాలాభిషేకం చేశారు.

## మొగిలిగిద్ద గ్రామంలో 50 లక్షలతో మైనారిటీ కమ్యూనిటీ హాల్ భవనం మంజూరు

- ప్రొసీడింగ్ అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఎమ్మెల్యేను సన్మానించిన మొగలిగిద్ద మైనారిటీ నాయకులు మరియు గ్రామస్తులు




మొగిలిగిద్ద గ్రామంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు మొగలిగిద్ద గ్రామంలో మైనారిటీ జనాభా ఎక్కువ ఉన్నందున మైనార్టీ లకు కమ్యూనిటీ హాల్ (షాది ఖానా) మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే గారు విజ్ఞప్తి చేసిన వెంటనే మొగలిగిద్ద గ్రామంలో కమ్యూనిటీ హాల్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మైనార్టీ కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం 50 లక్షల రూపాయలు మంజూరు అయిన నేపథ్యంలో ప్రొసీడింగ్ ను మొగిలిగిద్ద నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా మొగిలిగిద్ద మైనార్టీ నాయకులు వీర్లపల్లి శంకర్ గారిని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్రాజ్ గౌడ్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అంబటి రాజు, మైనారిటీ నాయకులు మాలిభాయ్, రావుఫ్ బాయ్, పాషా భాయ్, హాజి భాయ్, లతీఫ్ భాయ్, ఖలీల్, బబ్లు, షాబీర్, ఫాజిల్, అమిర్, సమీర్, తబ్రేజ్, అంబటి రంజిత్, భరత్, కుమార్, లడ్డు తదితర మైనార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం

- జాతీయ బీసీ సేన ఆధ్వర్యంలో ఆర్. కృష్ణయ్య చిత్రపటానికి పాలాభిషేకం
- 42 శాతం రిజర్వేషన్ల ప్రకటనపై బీసీ సేన సంబరాలు




బీసీల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య నాయకత్వాన్ని గౌరవిస్తూ, శనివారం షాద్ నగర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం సమీపంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ ఆదేశాల మేరకు, అసెంబ్లీ బీసీ సేన అధ్యక్షులు కత్తి చంద్రశేఖర్ పర్యవేక్షణలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడిన బీసీ సేన నాయకులు, గత కొద్ది రోజులుగా జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణన్న మార్గదర్శకత్వంలో షాద్ నగర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఉద్యమం ద్వారా 42% బీసీ రిజర్వేషన్ల సాధనకు గట్టి పునాది వేసినట్టు పేర్కొన్నారు. ఈ ఉద్యమ ఫలితంగా బీసీ వర్గాలకు న్యాయం జరగడంతో, ఆ పోరాటంలో కీలక పాత్ర పోషించిన ఆర్. కృష్ణయ్యకు కృతజ్ఞతగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ అధ్యక్షులు అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి అసెంబ్లీ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్ అసెంబ్లీ యువజన అధ్యక్షులు అలాది శ్రీనివాస్ టౌన్ అధ్యక్షులు తంగిడిపల్లి శంకర్ అసెంబ్లీ కోశాధికారి జమాల్పూర్ చందూలాల్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్ టౌన్ కార్యదర్శి మల్కాపురం రవి టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కల జలజ ఫరూక్ నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సౌజన్య అసెంబ్లీ ప్రచార కార్యదర్శి మమత అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు ఏలూరు వసంత ఉపాధ్యక్షురాలు బాలమని వార్డు అధ్యక్షురాలు సింధూర ఫరూక్నగర్ మండల్ ఉపాధ్యక్షురాలు స్రవంతి కొందరు మండల అధ్యక్షులు అనిత మండల చెన్నయ్య ఫరూక్నగర్ నందిగామ మండల అధ్యక్షులు మహేందర్ ఫరూక్నగర్ అధ్యక్షులు రవి. చౌదర్ గూడా గ్రామ అధ్యక్షులు పుర్ర రాజు చౌదర్ గూడా మండల ఉప అధ్యక్షులు అమృతం దామోదర్. మరియు ఇతరులు పాల్గొన్నారు.

# తెలిసి అడుగేసినావే ఎడారంటి ఆశల వెనుక..

**● "కవితక్క"కు కరువైన బిఆర్ఎస్ ఆదరణ ● షాద్ నగర్ నియోజకవర్గ పర్యటనలో కవిత వెంట ఆమె అభిమానులే ● కనిపించని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ● కేశంపేటలో కూడా కవిత కార్యక్రమానికి హాజరుకాని బిఆర్ఎస్ నాయకులు**



**షాద్ నగర్:** రాణీ రాణమ్మ ఆనాటి నవ్వులు ఏవమ్మా.. చిలక ఏ తోడు లేక ఏటీపమ్మ ఒంటరి నడక .. తెలిసే అడుగేసినావా ఎడారంటి ఆశల వెనుక.. నువ్వేమి చేశావు నేరం నీకు ఎక్కడ అంటింది పాపం చిన్నబోకుమా..! "నో డౌట్" ఇవన్నీ సినిమా పాటలే కానీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పర్యటన సందర్భంగా పలువురు ఈ పాటలను అక్కడక్కడ ప్రస్తావించారు. తెలంగాణ జాతిపితగా కొలిచే రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారాలపట్టి ఎమ్మెల్సీ కవిత రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ పర్యటనకు రావడంతో ప్రస్తుతం ఆమె పర్యటనలు కనిపించని బిఆర్ఎస్ శ్రేణుల తీరు చూసి జనం అవాక్కయ్యారు. నియోజకవర్గంలోని కేశంపేట మండలం వేముల నర్వ, కాకునూరు గ్రామాల్లో ఆమె పర్యటన శనివారం సాగింది. జాగృతి కార్యకర్తలు అభిమానులు ఆమె వెంట మాత్రం కనిపించారు. ఒక బీఆర్ఎస్ నాయకుడు కూడా అటువైపు తొంగి చూడలేదు. ఏమిటి విచిత్రం ఏమిటి పరిస్థితి.. ఒకప్పుడు రాజా మర్యాదలతో రానివాసాలు చూసిన బిఆర్ఎస్ యువరాణికి కనీసం స్వాగతానికి కూడా నోచుకోకపోవడంతో ప్రజలు పదేపదే ఈ అంశాన్ని చర్చించుకున్నారు. ప్రభుత్వంపై ఆమె గళం విప్పి వ్యతిరేక పోరాటానికి ముందుకు వచ్చిన కవితకు స్థానిక మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఇలాంటి ప్రముఖులు కూడా ఈ పర్యటనలో కనిపించలేదు. అదేవిధంగా ద్వితీయశ్రేణి నాయకులు గానీ లేదా చిన్న కార్యక్రమం అయినా ఎంతో హల్చల్ చేసే ఇతర నాయకులు కార్యకర్తలు సైతం కవిత పర్యటనకు దూరంగా ఉన్నారు. కేశంపేట మండలం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సొంత మండలం కావడం చేత అంజయ్య యాదవ్ వర్గీయులు కనీసం ఆమెను రిసీవ్ చేసుకుంటున్నారన్న సమాచారం అక్కడక్కడ వ్యాపించింది. అయితే చివరాఖరి వరకు వారు కూడా ఎక్కడ కనిపించలేదు. ఆనాటి వైభోగాన్ని కళ్లారా చూసిన కవిత నేడు తన అభిమానులే చివరకు దిక్కై కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టడం పలువురు ప్రజలను ఆలోచింపజేసింది. కవిత కూడా తన ప్రసంగాల్లో కేసీఆర్ ప్రస్తావన తప్ప మరెవరి ప్రస్తావన తీసుకురాలేదు. స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీని ఓడగొట్టాలి అన్నారు తప్పని గెలిపించాలి అని కూడా కవిత సూచించక పోవడం గమనార్హం. ప్రస్తుతం ఎమ్మెల్సీ కవిత రాక బిఆర్ఎస్ పార్టీకి ఒక విధంగా నష్టం చేకూర్చిందనే చెప్పాలి. కెసిఆర్ కుటుంబంలో జరుగుతున్న అంతర్గత యుద్ధం ప్రభావం ఈ నియోజకవర్గంలో కూడా కనిపించింది అనడానికి ఇదో నిదర్శనం అని ప్రజలు అభిమానులు అంటున్నారు. కుటుంబ విభేదాలు సహజమే కానీ కెసిఆర్ గారాలపట్టి వచ్చిన సమయంలో కనీసం స్వాగతానికైనా తను నోచుకోలేదా అన్న గ్రామీణ మహిళల ప్రశ్నల వర్షం కురుస్తూనే ఉంది. కెసిఆర్ బిడ్డగా కవిత పర్యటనలు చేస్తున్నారు. ఈ సందర్భంగా పర్యటనలో మీడియా అడిగిన ప్రశ్నలను కూడా కవిత చాలా తెలివిగా తోసిపుచ్చారు. రాజకీయాల్లో మళ్లీ బిజీ అయిన జాగృతిని మళ్లీ తెరమీదకు తెచ్చి తన సత్తా చాటుతున్నారు. ఇప్పటికే హరీశ్, కేటీఆర్ మధ్య కోల్డ్ వార్ నడుస్తుందన్న ప్రచారం జరుగుతున్న వేళ కవిత మరో పవర్ సెంటర్‌గా మారుతున్నారన్న చర్చ తెరమీదకు వస్తోంది. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పొలిటికల్‌గా మళ్లీ యాక్టివ్ అవుతున్నారు. లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయి..జైలు నుంచి రిలీజ్ అయినా తర్వాత కూడా ఇప్పటివరకు సైలెంట్‌గానే ఉంటూ వచ్చారు. హెల్త్ ఇష్యూస్‌తో ఇంటికే పరిమితమైన కవిత.. ఇటీవల బీసీ నినాదంతో మళ్లీ లైమ్ లైట్‌లోకి అప్పట్లో వచ్చారు. మళ్లీ మహాలక్ష్మి పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా రేవంత్ సర్కార్‌ను ఇబ్బంది పెట్టేందుకు ఓ బ్రహ్మాస్త్రాన్ని సిద్ధం చేస్తున్నారు. అసెంబ్లీలో పూలే విగ్రహం ఏర్పాటు-బీసీ హక్కుల సాధన ఎజెండాతో యూనైటెడ్ పూలే ఫ్రంట్, భారత జాగృతితో ప్రజల్లోకి ఆమె క్రియాశీలక రాజకీయాల్లో వచ్చారు. జైలుకు వెళ్లే ముందే పూలే ఫ్రంట్‌ను పెట్టారు కవిత ఈ విషయం అందరికీ తెలిసిందే. కవిత జైలుకెళ్లాక జాగృతి సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఇప్పుడు జాగృతిని మరోసారి యాక్టివ్ చేసేందుకు జాగృతి సమావేశాలు నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే ప్రజా సమస్యలపై పోరాడుతూ రేవంత్ సర్కార్‌పై కేటీఆర్, హరీశ్ రావు ఒత్తిడి పెంచుతున్నారు. సీఎం రేవంత్‌ను ప్రతి విషయంలోనూ ఇరకాటంలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ ఇద్దరు నేతలకు కవిత తోడైతే మరింత జోష్ వచ్చే అవకాశం ఉందని ఊహించాయి పార్టీ వర్గాలు. కానీ ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆమెతో కలిసి రావడం లేదు. అయితే కేసీఆర్ సూచనలతోనే జైలు నుంచి వచ్చాక కవిత సైలెంట్‌గా ఉన్నారన్న టాక్ వినిపించింది. ఇప్పుడు మళ్లీ ఆమె యాక్టివ్ కావడం కూడా గులాబీ దళపతి వ్యూహంలో భాగమేనన్న చర్చ జరుగుతోంది. ఇలాంటి సమయంలో ఆమె షాద్ నగర్ నియోజకవర్గ పర్యటన తర్వాత బిఆర్ఎస్ శ్రేణులు కవితకు పూర్తిగా దూరంగా ఉన్నట్లు తేటతెల్లం అయింది. కవిత పర్యటన సందర్భంగా కూడా కొందరు టిఆర్ఎస్ శ్రేణులు కవిత పర్యటన కోసం ఇలాంటి ఏర్పాట్లు చేయవద్దని అనవసర రాద్ధాంతం సృష్టించవద్దని కొందరు పేర్కొన్నట్లు కవిత అభిమానులు కేశంపేటలో ఆమె పర్యటన సందర్భంగా మీడియా ముందు వాపోయారు. కవిత ఎడారింటి ఆశల వెనుక ఇలా సింగిల్ గా బిఆర్ఎస్ మద్దతు లేకుండా పోరాడుతున్నారు. గురువింద ఈ సమాజం, పరనింద తన నైజం. తనకింద నలుపు తత్వంగమనించలేదు సహజం. తన కళ్ళముందు ఘోరంకాదనదు పిరికి లోకం. అన్యాయమైన తనపై మోపింది పాప భారం.. అనాటి ద్రౌపదికిఈనాటి నీ గతికిఅసలైన అవమానము చూస్తున్న ఆ కళ్ళది.. అంతే కాని నీలో లేదే లోపం అంటూ మరికొందరు కవితను ఉద్దేశించి పాడుకుంటున్నారు.

## బాగున్నారా అమ్మా..!

**● మహిళలను ఆప్యాయంగా పలకరించిన కవిత**
**● షాద్ నగర్ నియోజకవర్గం వేముల నర్వలో కవిత పర్యటన**
**● వేముల నర్వలో జాగృతి కార్యాలయం సందర్శన**
**● కవితకు హారతితో అభిమానుల స్వాగతం**







బాగున్నారా అమ్మా.. అక్కా అంటూ నూరారా ఆప్యాయంగా పలకరిస్తూ జాగృతి అధినాయకురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలం వేముల నర్వ గ్రామంలో ప్రజలను మహిళలను ప్రత్యేకంగా పలకరించారు. శనివారం గ్రామానికి జాగృతి కార్యాలయ ప్రారంభోత్సవానికి వచ్చిన ఆమెకు జాగృతి కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు తదితర అభిమానులు ఆమెకు హారతి పట్టి తిలకం దిద్ది స్వాగతం పలికారు. గ్రామ శివారులోని కారు దిగిన ఆమె నడుచుకుంటూ కార్యాలయం వైపు తరలివచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఇరువైపులా కవితను చూడడానికి నిలబడిన గ్రామీణ లతో ఆమె అమ్మ బాగున్నారా అక్క తమ్ముడు అంటూ ఆప్యాయంగా పలకరించుకుంటూ వచ్చారు. కార్యాలయంలో రెండు నిమిషాల పాటు ఆమె అభిమానులతో ముచ్చటించారు.

## అల్లు అర్జున్‌కి ఒక న్యాయం ... విజయ్ దేవరకొండకి ఇంకొకదేంటి

**● గిరిజనుల ఆవేదన వ్యక్తం చేస్తున్న యువనేత ఆకాష్ నాయక్ ● ట్రైబల్స్‌పై చేసిన వ్యాఖ్యలపై చర్యలు ఎందుకు లేవని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న గిరిజన సంఘాలు**




గిరిజనుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు విజయ్ దేవరకొండపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినా ఇప్పటికీ అతడిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడాన్ని గిరిజన సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ మేరకు గిరిజన యువ నేత ఆకాష్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ...సినీ నటుడు అల్లు అర్జున్‌కి ఒక న్యాయం, విజయ్ దేవరకొండకి ఇంకొక న్యాయమా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ట్రైబల్ కమ్యూనిటీని పాకిస్తాన్ ఉగ్రవాదులతో పోల్చిన వ్యక్తిని ఇప్పటివరకు అరెస్ట్ చేయకపోవడం దారుణం. కేవలం నామమాత్రంగా కేసు నమోదు చేసి ఊరుకున్న ప్రభుత్వం ఏ సంకేతాలు ఇస్తోంది అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విజయ్ దేవరకొండను తక్షణమే అరెస్ట్ చేసి, గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని, పోలీస్ శాఖను గిరిజన యువ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. బాధిత గిరిజన సమాజానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు సంతోష్ నాయక్, ఆకాష్ చౌవన్, ప్రకాష్ నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపిన రెండు తెలుగు రాష్ట్రాల బీజేపీ అధ్యక్ష ఎన్నిక..

**● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..**
**● రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షులను ఘనంగా సన్మానించిన శ్రీవర్ధన్ రెడ్డి..**



రెండు తెలుగు రాష్ట్రాల బిజెపి అధ్యక్షులు ఎన్.రామ్ చందర్ రావు గారు మరియు పివియన్ మాధవ్ మరోసారి హైదరాబాద్ లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా శ్రీవర్ధన్ రెడ్డి అనేక సంవత్సరాల నుండి రామ్ చందర్ రావుతో వారికున్న ఏబీవీపీ లో బీజేపీ లో అనుబంధాన్ని, మాధవ్ తో ఏబీవీపీ లో సమకాలీకులుగా పనిచేసిన సందర్భం ,శ్రీవర్ధన్ గారు ఆంధ్రలో ప్రకాశం జిల్లా లో ఏబీవీపీ ఫుల్ టైంగా పనిచేస్తున్న సందర్భము మాధవ్ తో వ్యక్తి గతంగా ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాంచందర్ రావు మరియు మాధవ్ గతంలో ఏబీవీపీ నుండి కూడా ఎంతో కష్టపడి పని చేసిన నాయకులని, ఎన్ని వడిదుడుకులు వచ్చినా సంఘ విద్రోహ శక్తులతో పోరాడి పజాతీయవాద సిద్ధాంతం కోసం పని చేసిన నాయకులని ఈ సారి అధ్యక్ష ఎన్నిక కార్యకర్తల్లో ఆత్మ విశ్వాసాన్ని నింపిందని అన్నారు. బిజెపి అన్ని పార్టీల కన్న భిన్నమైనదని, కష్టపడి పని చేసే నాయకులను బిజెపి గుర్తిస్తుందని అన్నారు. ఇరు నాయకుల నాయకత్వం లో రెండు తెలుగు రాష్ట్రాలలో పార్టీ బలోపేతం అవుతుందని, అదేవిదంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అఖండ విజయం సాధిస్తుందని ఆకాంక్షించారు..

## చదువుతోపాటు క్రీడలు, యుద్ధ విద్యలు ఎంత అవసరం..

**● విద్యార్థులను అభినందించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**




షాద్ నగర్ పట్టణంలోని స్థానిక సాయిరాజా కన్వెన్షన్ హాల్లో కరాటే మాస్టర్ చెన్నయ్య గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పాఠశాలల క్రీడల కరాటే అసోసియేషన్ 12వ సౌత్ ఇండియా నేషనల్ కరాటి ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరుకావడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు యుద్ధ విద్యలు ఎంతో అవసరమని అన్నారు. అదే విధంగా విష్ణువర్ధన్ రెడ్డి అక్కడ ఉన్న కరాటి విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, అత్తాపురం మహేందర్ రెడ్డి, మిద్దె గణేష్ , రంగన్న గౌడ్ తదితరులు ఉన్నారు.




**మంగంపేట గ్రామంలోని బెస్ట్ వెంచర్ యజమాని గారు ధ్వంసం చేసిన బస్టాండు మాత్రం ఈరోజు వేల వేల లాడుతుంది కానీ వెంచర్ మాత్రం కళకళలాడుతుందంటే దీనికి కరకులోవరువెంచర్ యొక్క యజమానికి సపోర్టు చేస్తున్న ప్రతి ఒక్క నాయకులందరికీ విజ్ఞప్తి ఎందుకంటే ఈరోజు మన గ్రామానికి ముఖ్యంగా చాలా అవసరమైన వస్తువులు ఇస్తున్న హెటిరో పరిశ్రమ వారు మన గ్రామ పాటశాల లకు అవసరమైన వస్తువులను అడిగే అవకాశం మనకు ఉండదని చెప్పిన మీరే ఈరోజు వెంచర్ మాత్రం కలకల లాడుతుంటే చూస్తున్నారు బస్టాండు మాత్రం బేస్మెంట్ వరకే ఉన్న ఎవ్వరు కూడా పట్టించుకోవడం లేదు**



## షాద్ నగర్ నియోజకవర్గం కాకునూరు గ్రామంలో "పోస్ట్ కార్డ్" ఉద్యమం ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత





గౌరవనీయులైన శ్రీమతి సోనియాగాంధీ గారికి... తేదీ: 11/4/25

2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 'అభయహస్తం' మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీల్లో భాగంగా 'మహాలక్ష్మి' పథకం కింద తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇస్తామని మీ సమక్షంలో మీరు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట ఇచ్చి ఉన్న విషయం మీకు విధితమే.


తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తయింది. అయినా ఈ పథకం కింద నాకు ఇస్తామన్న రూ.2500 నాకు ఇప్పటి వరకు అందలేదు. ఈ పథకం కోసం నేను దరఖాస్తు కూడా చేయడం జరిగింది. ఈ పథకం పొందడానికి నాకు అన్ని అర్హతలున్నాయి. దయచేసి, మీరు తెలంగాణ ముఖ్యమంత్రికి, తెలంగాణ ప్రభుత్వానికి నాకు గత 15 నెలలుగా మహాలక్ష్మి పథకం కింద రావాల్సిన రూ.37,500 (పాత బకాయిలు)తో సహా ప్రతి నెల రూ.2500 మంజూరు చేయాలని ఆదేశించాలని మీకు నేను సవినయంగా కోరుతున్నాను.

ఇట్లు

గౌరవనీయులైన శ్రీమతి సోనియాగాంధీ గారికి... 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 'అభయహస్తం' మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీల్లో భాగంగా 'మహాలక్ష్మి' పథకం కింద తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇస్తామని మీ సమక్షంలో మీరు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట ఇచ్చి ఉన్న విషయం మీకు విధితమే. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తయింది. అయినా ఈ పథకం కింద నాకు ఇస్తామన్న రూ.2500 నాకు ఇప్పటి వరకు అందలేదు. ఈ పథకం కోసం నేను దరఖాస్తు కూడా చేయడం జరిగింది. ఈ పథకం పొందడానికి నాకు అన్ని అర్హతలున్నాయి. దయచేసి, మీరు తెలంగాణ ముఖ్యమంత్రికి, తెలంగాణ ప్రభుత్వానికి నాకు గత 15 నెలలుగా మహాలక్ష్మి పథకం కింద రావాల్సిన రూ.37,500 (పాత బకాయిలు) తో సహా ప్రతి నెల రూ.2500 మంజూరు చేయాలని ఆదేశించాలని మీకు నేను సవినయంగా కోరుతున్నాను

## మోమిన్పేట్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఖాళీ పోస్టుల భర్తీ

**- ప్రిన్సిపల్ సిహెచ్ ఉషా కిరణ్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 12 తెలుగు వెలుగు:** వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండలంలోని మోమిన్పేట్ వికారాబాద్ నందు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ ఉషా కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కింది ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. జూనియర్ లెక్చరర్ కెమిస్ట్రీ, లైబ్రేరియన్, స్టాఫ్ నర్స్ పోస్టులకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు సిహెచ్ ఉషా కిరణ్ పేర్కొన్నారు. ఈ ఖాళీ పోస్టులకు సంబంధించి ఈనెల 14 15 తేదీలలో మోమిన్ పెట్ వికారాబాద్ పాఠశాలలో దరఖా స్తులను సమర్పించాలని తెలిపారు. ఇతర వివరముల కోసం 7981718918 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

# ఎమ్మెల్యే సాబ్ జర దేఖో

● డేంజర్ యమ డేంజర్ బ్రిడ్జి.. ● ఏ క్షణమైన బ్రిడ్జి కూలవచ్చు ● పొంచి ఉన్న ప్రమాదం... పట్టించుకోని అధికారులు.. ● క్షణం క్షణం భయం భయం.. ● బూర్గుల వయా హేమాజీ పూర్ మధ్య వంతెన శిదిలం.. ● కనీస మరమ్మత్తులకు సైతం నోచుకొని వైనం.. ● ఈ బ్రిడ్జ్ పంచాయతీరాజ్ అధికారి కంటపడేనా.. ● ఎప్పుడు కూలిపోతుంధోనని భయం గుప్పిట్లో ప్రయాణం.. ● కొత్త వంతెన నిర్మించాలని బూర్గుల గ్రామస్థులు వేడుకోలు..



ప్రధాన రహదారులు గ్రామాల్లో లింకు రోడ్లతో పురాతన కాలం నాటి వంతెన శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారాయి. ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ పంచాయతీరాజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు గొప్ప మంటున్నాయి. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని బూర్గుల వయా హిమాచపూర్ గ్రామాల మధ్య వెళ్లే బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుంది. బ్రిడ్జ్ కింద రాళ్లు కూడా కూలిపోతున్నాయి. ఏ క్షణాన ఆయన ఈ బ్రిడ్జి కూలిపోవచ్చు. ఈ గ్రామాల మధ్య రాకపోకలు కొనసాగించే ప్రజలు నిత్యం బస్సులు ఇతర ప్రైవేట్ వాహనాల ద్వారా వెళుతుంటారు. ఎప్పుడు ఏం జరుగుతుందో అని ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్న పరిస్థితి రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని బూర్గుల గ్రామంలో నెలకొంది. నిత్యం రద్దిగా ఉండే ఈ వంతెనపై వాహనాలు వెళ్లడంతో షాద్ నగర్ నుండి బూర్గుల వయా హేమాజీపూర్ గ్రామం వరకు ఆర్టీసీ బస్సులు నిత్యం ప్రయాణిస్తుంటాయి. అలాగే ప్రైవేట్ స్కూల్లో బస్సులు ద్విచక్ర వాహనాల పెద్ద పెద్ద వాహనాల కూడా అధిక సంఖ్యలో ఈ వంతెన పై రాకపోకలు కోనసాగిస్తుంటాయి. గత సంవత్సరంలో ఏడ తెరిపి లేకుండా కురిసిన వర్షాలకు బ్రిడ్జ్ సగం కూలిపోయి ఒక వైపు ఒరిగి ఉంది.. మరియు ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఇది ఏ క్షణంలో కూలి పోతుందో అని గ్రామస్థులు మరియు ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్య పై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఈ వంతెన వైపు కనీసం కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.. ఈ వంతెన ఇప్పటికే సగం విరిగినప్పటికీ పునర్నిర్మాణం నిర్మించే చర్యలు మాత్రం శూన్యం. ఈ ప్రధాన రహదారిలో వాహనాలు రాకపోకలకు ప్రమాద స్థితి నెలకొనే ప్రమాదం ఉందని ఆయా గ్రామల ప్రజలు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది కనుక కూలిపోతే ప్రాణ నష్టం జరిగే పరిస్థితి నెలకొని ఉంది. కావున ఆయా గ్రామాల ప్రజలకు రోడ్డు మార్గం సరిగ్గ లేక చాలా ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు ఉన్నాయి.. ఆయా గ్రామాల ప్రజలకు ఈ రోడ్డే ప్రధాన రోడ్డు ఈ రోడ్డు తప్ప వెళ్ళడానికి వేరే మార్గం మాత్రం లేదు.. ఈ రోడ్డుపై రాత్రి సమయాల్లో కూడా ప్రయాణికులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. ఏళ్ళ నాటి క్రితం నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరుకొని రహదారిలో వెళ్లే వాహనాలకు రాకపోకలకు ప్రమాదకరంగా మారిందని ఈ బ్రిడ్జ్ సగం కూలిపోగా మిగిలిన సగ భాగం కూలెందుకు సిద్ధంగా ఉందని అధికారులు ఈ సమస్యపై వెంటనే స్పందించి వంతెన నిర్మాణ తక్షణ చర్యలు చేపట్టాలని బూర్గుల గ్రామ ప్రజలు మరియు వాహన దారులు పరిసర గ్రామల ప్రజలు కోరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ బ్రిడ్జ్ నిర్మాణం విషయంలో చొరవ తీసుకోవాలని జనాలు కోరుతున్నారు.



# బెల్టు షాపులను అరికట్టి, వైన్ షాప్ పర్మిట్ రూమ్ల విషయంలో కఠినంగా వ్యవహరించి బార్లను ఆదుకోండి...

● తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి దామోదర్ గౌడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బెల్ట్ షాపులతో పాటు వైన్ షాప్ పర్మిట్ రూమ్ల విషయంలో కఠిన చర్యలు తీసుకొని నష్టాల్లో ఉన్న బార్లను ఆదుకోవాలని తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జి దామోదర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. సోమవారం కూకట్పల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బార్ల లైసెన్సుల కోసం లక్షల రూపాయలు పెట్టి బార్లు తీసుకున్న వాళ్ళు అవి నడవకపోవడంతో తీవ్రమైన నష్టాల్లో కూరుకు పోతున్నారన్నారు. ఎక్కడ పడితే అక్కడ బెల్టు షాపులు వెలిస్తుండడం వల్ల బార్లు నష్టాల్లో ఉంటున్నాయి అన్నారు. అంతేకాకుండా వైన్ షాపుల పర్మిట్ రూముల విషయంలో ఎక్సైజ్ శాఖ కఠిన నిర్ణయాలు తీసుకోకపోవడం కూడా బార్ల నష్టానికి కారణాలు అవుతున్నాయి అన్నారు. నిబంధనల ప్రకారం 100 స్క్వేర్ మీటర్లలో ఎలాంటి కుర్చీలు టేబుల్స్ వేయకుండా శీను బండారాలు అమ్మకుండా ఉండాల్సిన వైన్ షాప్ పర్మిట్ రూమ్ లు పెద్ద పెద్ద షెడ్లు వేసి నడిపిస్తుండడంతో బార్ల వైపు వినియోగదారులు రావడం లేదన్నారు. హాయ్ ఆ వైన్ షాప్ లలో 500 స్క్వేర్ మీటర్ల నుండి 2,000 స్క్వేర్ మీటర్ల వరకు పర్మిట్ రూములను నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాప్ ల వద్ద ఏర్పాటు చేసి బార్ల మాదిరిగా సప్లై చేస్తున్నారని పేర్కొన్నారు. గతంలో పలుమార్లు ఈ విషయంలో ప్రొవిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ కి వినతి పత్రం ద్వారా సమస్యలు తెలియజేయడం జరిగిందని దామోదర్ గౌడ్ చెప్పారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు బెల్టు షాపులను అరికట్టి వైన్ షాపుల వన్ మీట్ రూమ్లు విషయంలో కఠిన తరమైన చర్యలు తీసుకుంటే బార్లు నష్టపోకుండా ఉంటాయని విజ్ఞప్తి చేశారు. ఇటీవల సస్పెండ్ కు గురైన బాలానగర్ ఎక్సైజ్ సీఐ వేణు కుమార్ వైన్ షాపుల నిర్వాహకులను బెల్ట్ షాపులను ప్రోత్సహి హిస్తూ వచ్చారని కొత్తగా వచ్చే అధికారి బార్ల యజమానులను దృష్టిలో పెట్టుకొని కఠినంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఈ రామకృష్ణ కార్యదర్శి పల్లె నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.


# జుక్కల్, ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్ పర్యటన...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం కోసం కామారెడ్డి జిల్లా పరిధిలోని జుక్కల్, ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్ శనివారం పర్యటించారు. జిల్లా, మండల కమిటీల ఏర్పాటుకు అయిన స్థానిక నాయకులతో కలిసి విస్తృత కసరత్తు చేశారు. పార్టీ కోసం పనిచేసే నాయకులను కొందరి ఎంపిక చేసి అధిష్టానానికి పంపించారు. అధిష్టానం నిర్ణయం మేరకు త్వరలో నూతన కమిటీలను ప్రకటిస్తామని ఈ సందర్భంగా బండి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అజ్మతుల్లా, ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కైలాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న దళిత మహిళకు పరామర్శ



**తెలుగు - వెలుగు,తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దళితులకు ముఖ్యంగా మహిళలకు రక్షణ లేకుండా పోతుందని మాజీ హెూం మంత్రి తానేటి వనిత విమర్శించారు. శనివారం ఇటీవల అనపర్తి మండలం దుప్పలపూడిలో జరిగిన దాడిలో గాయపడి అనపర్తి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దళిత మహిళను వైయస్సార్సీపి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, మాజీ హెూంమంత్రి తానేటి వనిత, పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి (అనపర్తి), తలారి వెంకటరావు (గోపాలపురం) పరామర్శించి ఆమెకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్న చందంగా చంద్రబాబు తనయుడు లోకేష్ రెడ్డబుక్కు పట్టుకుని తిరుగుతుంటే నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూడా అదే బాటలో అమాయక ప్రజలపై దాడులు చేస్తూ భయాందోళనలు సృష్టిస్తున్నారని పేర్కొన్నారు. నిందితులకు కఠిన శిక్ష పడే విధంగా పోలీసులు చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి వేణు డిమాండ్ చేశారు. దళిత మహిళలకు న్యాయం జరిగే వరకూ పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని వైసీపీ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టి జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు నల్లమిల్లి మురళి మోహన్ బాలకృష్ణారెడ్డి, వల్లభ శెట్టి రామ సతీష్, ఎంపిటిసి కొండేటి భీమేష్, వైస్ ఎంపీపీ కర్రి ఏసుదాసు తదితరులు పాల్గొన్నారు.



# ఆపత్కాలంలో ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

● కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జులై12:** జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి జహీరాబాద్ టౌన్ : పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీ డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి నివాసంలో శనివారం జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయ నిధి 13,68,000 /- విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ సహాయ నిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహం. సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి చెక్కులు పొందిన లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ముబీన్,జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.రాములు,రాజశేఖర్, తహేరా బేగం,మల్లికార్జున్ రెడ్డి,భీమయ్య,నర్సింహారెడ్డి, మల్లారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,రాజు,అశ్విన్ పాటిల్,హర్షవర్ధన్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,కిరణ్ కుమార్ గౌడ్,జగదీశ్వర్ రెడ్డి,నథానెయల్,సునీల్,నర్సింహా యాదవ్,నాగి శెట్టి,మల్లికార్జున్,గోవర్ధన్ రెడ్డి,ఇమామ్ పటేల్,హన్మంత్ రెడ్డి,నిజాం,రాజేంద్ర,వేంకట్ రెడ్డి, సందీప్ మరియు లబ్దిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అరుదైన ఎస్ఎల్ఈ వ్యాధితో బాధపడుతున్న యువకుడికి ఆర్థిక సహాయం



**ప్రొద్దుటూరు జులై 12:-** మున్సిపల్ పరిధిలోని 23వ వార్డుకు చెందిన షేక్ అరీఫ్ అనే వ్యక్తి అరుదైన ఎస్ఎల్ఈ వ్యాధితో బాధపడుతూ సహాయం కోసం ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష కార్యాలయానికి వెళ్ళి తన అనారోగ్య పరిస్తితిని వివరించి ఆర్థిక సహాయాన్ని కోరారు. ఈ చికిత్సకు 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలుసుకున్న ఇర్ఫాన్ బాషా వెంటనే స్పందించి అరీఫ్ కు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవత్వ కోణంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి ఆరీఫ్ ను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఆరిఫ్ త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద రక్తదాన శిబిరం అభినందనీయం



**ప్రొద్దుటూరు జులై 12:-** స్వచ్ఛంద రక్తదాన శిబిరం అభినందనీయమని ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వాసుపత్రి హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ రంగనాథ్, బ్లడ్ బ్యాంక్ డాక్టర్ గోపాల్ తెలిపారు. శనివారం స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రిలో స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న ద్వితీయ వార్షిక రక్తదాన వారోత్సవాల పోస్టర్ ను వారి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పంట పొలాల కంచిన తగలబెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**ఓబులవారిపల్లి జూలై 12 :-** ఓబులవారిపల్లి మండలం చెన్నరాజు పోడు గ్రామానికి చెందిన పత్తి సుబ్బరాయుడు. మామిడి తోట కంచెను అందులో ఉన్న కటవ ను గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి నిప్పంటించినట్టు బాధ్యత రైతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ. పాత కక్షలు కారణంగా కొంతమంది పని కట్టుకొని నా ఎదుగుదలను ఓర్చుకోలేక మా పొలానికి సంబంధించిన కంచెను అందులో ఉన్న కంపచెట్లను కు నిప్పంటించి ఆస్తి నష్టపరిచినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఫిర్యాదు చేయడం జరుగుతుందని వారు తెలిపారు అంతేకాకుండా ఇలాంటి దుచ్చరీలకు పాల్పడి వ్యక్తులను చట్టబద్ధమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని అటు అధికారులను ఇటు ప్రభుత్వ అధికారులను పోలీసు ఉన్నతాధికారులను. కోరుతున్నామన్నారు

# పల్లా జాతీయ కవితా పురస్కారం -2025 సదస్సుకు ఆహ్వానం

**ప్రొద్దుటూరు జులై 12:-** ఈ నెల 13వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు పట్టణ నడిబొడ్డున వున్న అగస్తేశ్వర (శివాలయం) ఆలయ ప్రాంగణంలో పురస్కార ప్రదానోత్సవం జరుగుతుందని యువ సాహితి వ్యవస్థాపకులు డాక్టర్ పల్లాకృష్ణ తెలిపారు. ఎనిమిదవ పల్లా జాతీయ కవితా పురస్కారం 2025తో పాటు 7500/- రూ. నగదు బహుమతి అందుకోబోతున్న కవి హైదరాబాద్ కు చెందిన ప్రముఖ సినీ, టివీ సీరియల్ గేయ రచయిత మంటలు స్నానం కవితా సంపుటి కవి మౌనశ్రీ మల్లిక్, ఈ కవితా సంపుటిని ప్రముఖ సాహితీ విమర్శకులు, న్యాయ వాది సి.వి సురేష్ సమీక్షిస్తారని వివరించారు. పురస్కార ప్రదానోత్సవ సదస్సుకు ముఖ్య అతిథిగా కొనిరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, ప్రత్యేక అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత డీకే చదువుల బాబు, అధ్యక్షులుగా ప్రముఖ అనువాద రచయిత డాక్టర్ కొమ్మిశెట్టి మోహన్ రానున్నారని తెలియజేశారు. ఈ సాహితీ సదస్సుకు కవులు, రచయితలు, సాహితీ మిత్రులు తప్పక హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

# అన్నమయ్య జిల్లా వైయస్సార్ యూత్ ప్రెసిడెంట్‌గా పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి నియమితులయ్యారు



**పీలేరు, జూలై 12 :-** అన్నమయ్య జిల్లా యూత్ ప్రెసిడెంట్ గా పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి నియమితులైనట్లు నియామక పత్రాన్ని పీలేరు మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పీలేరు నందు విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో నియామక పత్రాన్ని పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి కి మాజీ శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి అందజేశారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పజెప్పిన వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, చింతల రామచంద్ర రెడ్డి, సుధీర్ రెడ్డి, హరీష్ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి లకు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

# బంగారు భవితకు బాటలు వేసుకోవాలి

- అత్యున్నత స్థాయికి ఎదగాలి
- లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాకారానికి కార్యాచరణతో శ్రమించి సాధించాలి
- జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్



**కడప టౌన్ జులై 12:-** విద్యార్థి దశలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు కార్యాచరణ రూపొందించుకుని కష్టపడితే విజయం మీ సొంతమవుతుందని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ సంక్షేమంలో భాగంగా టెన్త్, ఇంటర్ లో ప్రతిభ కనబరిచిన 63 మంది పోలీసు, హోమ్ గార్డులు, డి.పి.ఓ సిబ్బంది కుటుంబాల పిల్లలకు నగదు ప్రోత్సాహక మెరిట్ స్కాలర్ షిప్ లు, ప్రశంశా పత్రాలను జిల్లా ఎస్.పి అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ మాట్లాడుతూ బాగా చదివి బంగారం లాంటి భవిష్యత్తుకు బాటలు వేసుకుని అత్యున్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. పోలీసు పిల్లలు చక్కగా చదివి మంచి మార్కులు సాధించి మెరిట్ స్కాలర్ షిప్ అందుకోవడం ప్రశంసనీయమన్నారు. ఈ స్పూర్తితో మున్ముందు రెట్టింపు కృషితో చదువులలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. విద్యార్థులు వారు ఎంచుకున్న రంగంలో, వృత్తిలో రాణించేందుకు, ఉన్నత లక్ష్యాలను అధిరోహించేందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం తప్పని సరిగా ఉండాలన్నారు. అప్పుడే వారు నిర్దేశించుకున్న లక్ష్యాలను సునాయాసంగా చేరుకోగలరన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ పిల్లల లక్ష్యసాధనకు దిశానిర్దేశం చేయాలని సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆరోగ్యం కాపాడుకుంటూ లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. పోలీస్ సంక్షేమం లో భాగంగా సిబ్బందికి వైద్య పరీక్షలు, అత్యవసర పరిస్థితుల్లో తక్షణం స్పందించి సిబ్బందికి వైద్య సేవలు అందించడంలో పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్ లు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి అభినందించారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్.పి శ్రీనివాసరావు, ఆర్.ఐ శ్రీశైల రెడ్డి, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్,ఈ.సి మెంబర్ ఏప్రిన్, పోలీస్, హోమ్ గార్డు, డి.పి.ఓ సిబ్బంది కుటుంబ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆగష్టు 3న జరిగే బహుజన కార్యక్రమంకు మద్దతు ప్రకటించిన ప్రజా, కుల సంఘాల నాయకులు



**అనంతపురం జులై 12:-** రిజర్వేషన్ల పరిరక్షణ సమితి మరియు రిజర్వేషన్ల ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టే బహుజన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంకు ఉమ్మడి అనంతపురం జిల్లా లోని కుల సంఘాల, ప్రజా సంఘాల నాయకులు మద్దతు ప్రకటించి పోస్టర్ విడుదల చేసే కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు మీడియా ప్రతినిధులుతో మాట్లాడుతు, దేశం లో జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాలలో వాటా కావాలి అని, చట్ట సభ లలో బిసి లకు 44%శాతం రిజర్వేషన్ల ను అమలు చేయాలని, విద్య, ఉద్యోగాలలో, స్థానిక సంస్థ లలో, ప్రయివేట్, కార్పొరేట్ సంస్థ లలో 44%శాతం బిసి లకు రిజర్వేషన్ కోసం అన్ని పార్టీ లు, ప్రజా సంఘాలు, దళిత, గిరిజన సంఘాలు మద్దతుగా నిలవాలని, బహుజన ప్రతినిధులు ఈ డిమాండ్ కోసం తమ వేదిక లలో గళం విప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాము.ఈ సందర్భంగా పార్లమెంట్ లో కులాల వారీగా జనాభా ను లెక్కించాలని తీసుకోన్న నిర్ణయం ను స్వాగతీస్తూ ఈ డిమాండ్ కోసం సహాయం చేసిన వారికి అభినందనలు తెలియ చేసే కార్యక్రమం ను రిజర్వేషన్ల పరిరక్షణ సమితి చేపట్టడం జరిగింది. ఈ బహుజన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మానం కార్యక్రమం ఆగష్టు 3న అనంతపురం జిల్లా కేంద్రంలోని లలిత కళా పరిషత్ లో జరుగుతుంది. కావున బహుజన విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులు, కళాకారులు, రాజకీయ నాయకులు కార్యకర్త లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారుఈ కార్యక్రమం లో బహుజన ప్రజా సంఘాల నాయకులు సాకే శ్రీహరి, చిరుతల విఠల్ గౌడ్, కమ్మన్న, డాక్టర్ ఆర్ నారాయణ నాయక్, ఎస్ సురేష్ బాబు, బాలరాజు,బాషా, మావిటి శ్రీరాములు, పామన్న యాదవ్, టి ఆదినారాయణ, పి జయ రాములు, ఎస్ శ్రీనివాసులు, ఆర్ మహేష్ నాయక్, ఉమా శంకర్,హరి గౌడ్, ఎల్లప్ప,దివిటి సోమశేఖర్ తూముచెర్ల కురుబ హరి, గిరికా మురళి, కప్పల జమదగ్ని, సాయి నాథ్ యాదవ్, మనోజ్ మౌర్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లె యూసిఐఎల్‌లో ఘనంగా 70వ డిఏఈ ప్లాటినం జూబ్లీ వేడుకలు

- ఆకట్టుకున్న డి.ఆర్.డి.ఓ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ బెనుధర్ సాహూ ప్రసంగం






**వేముల జులై 12:-**వేముల మండల పరిధిలోని స్థానిక తుమ్మలపల్లె యూసిఐఎల్ (యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) కర్మాగారంలో లో శనివారం ఉదయం ఘనంగా 70వ డిఏఈ ప్లాటినం జూబ్లీ వేడుకలను యూసీఐఎల్ యజమాన్యం నిర్వహించింది.అయితే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డి.ఆర్.డి.ఓ) గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ బెనుధర్ సాహూ హాజరవుగా..చీఫ్ సూపరింటెండెంట్ (ప్రొడక్షన్) ఎల్.కోటేశ్వరరావు మరియు గని మేనేజర్ బాదవత్ శ్రీను వరుసగా డాక్టర్ సాహూ మరియు ప్రమీల ఖుంటియాలకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి ఘనస్వాగతాన్ని పలికారు.డిఏఈ ప్లాటినం జూబ్లీ ప్రాముఖ్యతపై పరిచయ ప్రసంగాన్ని మిల్లు అదనపు సూపరింటెండెంట్ డాక్టర్ విపిన్ కుమార్ శర్మ చేయగా..మెకానికల్ అదనపు సూపరింటెండెంట్ ఎన్.వి రాజేష్ అధికారికంగా డాక్టర్ సాహూను ప్రేక్షకులకు పరిచయం చేశారు.అందులో భాగంగా డి.ఆర్.డి.ఓ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ బెనుధర్ సాహూ మాట్లాడుతూ..రక్షణ రంగంలో శాస్త్రీయ మరియు సాంకేతిక పురోగతి మరియు భారతదేశ అణు మరియు పారిశ్రామిక రంగాలతో దాని పరస్పర సంబంధం గురించి ఆయన తన లోతైన అంతర్ దృష్టి గురించి క్లుప్తంగా వివరించగా...గని డిప్యూటీ జనరల్ మేనేజర్ హెచ్.ఓ.డి కిషోర్ భగత్ మరియు మిల్ జనరల్ మేనేజర్ హెచ్.ఓ.డి సుమన్ సర్కార్ లు ఆలోచింపజేసే ప్రసంగాన్ని చేస్తూ..యూసీఐఎల్ యొక్క కార్యాచరణ పురోగతులు మరియు భవిష్యత్తు దృక్పథాన్ని హైలైట్ చేశారు.అనంతరం డాక్టర్ బెనుధర్ సాహూ చేసిన కృషికి గుర్తింపుగా యూసిఐఎల్ ప్రముఖులు డి.ఏ.ఈ మెమెంటో మరియు శాలువాతో సత్కరించారు.అనంతరం జియాలజీ అదనపు సూపరింటెండెంట్ అమ్జత్ అలీ ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది.అయితే బాగా సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమం జ్ఞాన మార్పిడికి ఒక అద్భుతమైన వేదికగా పనిచేసింది మరియు శాస్త్రీయ ప్రముఖులతో సహకారం ద్వారా భారతదేశం యొక్క అణుశక్తి వారసత్వాన్ని జరుపుకోవడంలో యూసీఐఎల్ నిబద్ధతను సూచిస్తుందనీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.కె.మిశ్రా,విజయ్ కుమార్,కె.నాగరాజు,బి.నవీన్ కుమార్ రెడ్డి,గంగాధర్, వాసుదేవ్ రెడ్డి,ఎల్.రాజేష్,టి.సి.ఎస్.రెడ్డి,హిమాన్షు తివారీ,ఎస్.కె.టాప్నో, సి.కిషోర్,ఇ.రాజు,ఎండీ.మునీర్,గణేష్ ఎస్.ఎస్.రవి, పి.శ్రీహర్ష, ఎల్.శ్రీహర్ష, కిరుపాం, కిరుత్పాదం,జెడి కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతైన ప్లాస్టిక్ వ్యర్థాలు



**ప్రొద్దుటూరు జులై 12:-** మండలంలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని ఎర్రగుంట్ల ం ప్రొద్దుటూరు బైపాస్ నందుగల బొంగు బజార్ గ్రీన్ ల్యాండ్ విల్లాస్ ఎదురుగా స్క్రాప్ పోగు చేసి ఉంచగా శనివారం మధ్యాహ్నం దాదాపు మూడున్నర గంటల ప్రాంతంలో ప్లాస్టిక్ అలాగే ఇతర వ్యర్థాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. విషయం తెలుసుకున్న ప్రొద్దుటూరు రూరల్ సీఐ అలాగే అగ్నిమాపక శాఖ వారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని అగ్నికీలలను ఆర్పి వేసే ప్రయత్నంలో పడ్డారు. దట్టంగా వ్యాపించిన పొగలవల్ల ఇక్కడి కాలనీ బస్సులు ఇబ్బందులకు గురయ్యారు. ఇకనైనా ఓపెన్ ప్లాట్ల నందు ఇలాంటి స్క్రాప్ వ్యాపారం చేసే వారికి యజమానులు అద్దెలకు ఆశపడకుండా బాడుగకు ఇవ్వకుండా పర్యావరణాన్ని కాపాడి తగు చర్యలు తీసుకొని వ్యర్థాల వల్ల కాలుష్యాన్ని అరికట్టవలసిందిగా కోరుతున్నారు

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం



**కడప రూరల్ జులై 12:-** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రతప్రాముఖ్యతలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు

### - మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దూదేకుల సంఘం అధ్యక్షులు భాష



**కూకట్ పల్లి జులై 12:-** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దూదేకుల సంఘం అధ్యక్షులు భాష ధన్యవాదాలు తెలియజేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి పెద్దపీట వేసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీకి ఎప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు. అలాగే రాబోయే ఎన్నికలలో దూదేకుల ను గుర్తించి అర్హులు అయినా వారికి ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ దూదేకుల కులస్తులకు అన్ని రకాలుగా ఆదుకోవాలని మేడ్చల్ జిల్లా మైనారిటీ ప్రజల తరుపున కోరుతున్నామని ఒక ప్రకటన తెలిపారు.

# సుపరిపాలనలో తొలిఅడుగు



**వేముల జూలై 12:-** ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు వేముల మండలంలోని నల్లచేరువు పల్లె గ్రామంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి తో కలిసి ఇంటిఇంటికీ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన మారెడ్డి జోగిరెడ్డి .ఈ సందర్భంగా నల్లచేరువుపల్లె గ్రామ టీడీపీ నాయకులు బాలపుల్లా రెడ్డి, ధరణిరెడ్డి సత్యమారెడ్డి, తో కలిసి ఇంటింటికి తిరిగి ఈ సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందజేసి వారి వద్ద నుండి సలహాలు సూచనలు స్వీకరించిన తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పేర్ల పార్థసారథి రెడ్డి కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఈ రోజు నల్లచేరువు పల్లె గ్రామానికి చెందిన అరిగెల శివ కుమార్ సుబ్బారాయుడు, విజయ రత్నం రామిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ,వెంకటరామిరెడ్డి తో సహా 10 కుటుంబాలు నల్లచేరువు పల్లె టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంపై న్యాయవిజ్ఞాన సదస్సు




**కడప జులై 12:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా గౌరవ ఎన్.శాంతి, ఆరవ అదనపు జిల్లా న్యాయమూర్తి కం ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి ఇంచార్జ్ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారు మరియు కె.ప్రత్యూష కుమారి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, ఇంచార్జ్ సెక్రటరీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు పానల్ న్యాయవాదులచే "మధ్యవర్తిత్వంపై" కడప కోర్టు ప్రాంగణం ఫ్యామిలీ కోర్టు దగ్గర న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యవర్తిత్వము యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు, మధ్యవర్తిత్వం అంటే ఒక మధ్య మతి తన నైపుణ్యంతో కక్ష దారుల సమస్యలను పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించే ప్రత్యేక ప్రక్రియ, మధ్యవర్తి కక్షిదారులకు తమ సమస్యలను తానే పరిష్కరించుకునే అవకాశాన్ని కల్పించే ప్రక్రియ, మధ్యవర్తి అంగీకార పత్రంలో షరతులను కచ్చిదారులకు వివరించి ఖరారు చేసి క్లుప్తంగా స్పష్టంగా సంపూర్ణంగా ఉండే ఒప్పంద పత్రాన్ని తయారుచేస్తారు, ఇది పూర్తిగా ఆంతరంగికమైన ప్రక్రియ ఇది పూర్తిగా స్వచ్ఛంద ప్రక్రియ దీనికి సంబంధించి నిర్దిష్టమైన ఆదేశిక నియమాలు అంటూ ఏమీ లేవు మొదలగు అంశాలను వివరించారు. అనంతరం మధ్యవర్తిత్వం సంబంధించిన కరపత్రాలను పంచిపెట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది హసీనా, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వినయ్ కుమార్, పారా లీగల్ వాలంటరీలు సురేష్ సహాయం, శ్రీనివాసరావు, నిర్మల మరియు ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు




**కడప రూరల్ జులై 12:-** జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలో స్కూల్, కాలేజీల విద్యార్థులు, ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం నగరంలోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కడప ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డి.కె జావెద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు ట్రాఫిక్ నియమ నిబంధనలను కడప ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డి.కె జావెద్ వివరించారు. సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మహిళలు ద్విచక్ర వాహనం పై వెళ్ళేటపుడు డ్రెస్ చున్నీ, చీర కొంగు ప్రమాదవశాత్తు వీల్ లో చిక్కుకుని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. యువత ఓవర్ స్పీడ్, ర్యాష్, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడుతున్నారని ట్రాఫిక్ సి.ఐ జావేద్ తెలిపారు. డ్రైవింగ్ లో సెల్ ఫోన్ మాట్లాడటం ప్రమాదకరమని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఒక కుటుంబం ఆర్థికంగా ఎంతో నష్టపోతుందని, కుటుంబ పెద్ద తీవ్రంగా గాయపడితే కుటుంబ సభ్యుల మనో వేదన లాంటి దుస్థితి ఎవ్వరికీ రాకూడదన్నారు. అందరూ తమ వంతు బాధ్యత గా రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు కృషి చేయాలని కడప ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డి.కె జావేద్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తాము రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తామని, రోడ్డు భద్రత కోసం తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం: మాజీ ఎమ్మెల్యే "సత్తి "




**తెలుగు - వెలుగు, తూ. గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు ఇవ్వాల్సిన పథకాలు ఇవ్వకుండా ఎగనామం పెట్టారని కొత్తగా చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఇటువంటి తరుణంలో ప్రజల పక్షాన పోరాటం చేద్దామని మాజీ ఎమ్మెల్యే, అనపర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శనివారం బిక్కవోలులో జరిగిన పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధిష్టానం పిలుపు మేరకు "రీకాలింగ్ చంద్రబాబూస్ మేనిఫెస్టో"కార్యక్రమం చేపట్టి బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ పేరుతో ప్రచారం చేసి ప్రజలను చైతన్యవంతులను చేద్దామని మాజీ ఎమ్మెల్యే సత్తి పిలుపునిచ్చారు. అన్నదాత సుఖీభవ,నిరుద్యోగులకు రూ. 3 వేలు, 18 నెలల మహిళ కు ప్రతినెల రూ.1500, 50 ఏళ్ళు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెన్షన్, ఉచిత బస్సు, గ్యాస్ సిలిండర్ అమలు కోసం ప్రభుత్వాన్ని నిలదీద్దామని అట్టి మండల అధ్యక్షులు పోతుల ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వంలో అక్రమ కేసులు, బెదిరింపులకు భయపడకుండా పార్టీ శ్రేణులు గట్టిగా నిలబడ్డారని, ఇదే స్ఫూర్తితో ప్రజలకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలు గురించి వివరిద్దామని పార్టీ జిల్లా అధికార ప్రతి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా మండల రైతు విభాగం అధ్యక్షులు కలిసెట్టి పాల్గుణ, పార్టీ రాష్ట్ర బూత్ కమిటీ సెక్రెటరీ బొడ్డు ముత్యాలరావు, అతి మండల అధికార ప్రతి నిధి గుబ్బల లాజర్ బాబు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బుద్దల కన్నారావు, కోరుకొండ నాగేశ్వరరావు, తమ్మిరెడ్డి నాగ శ్రీనివాస్ రెడ్డి, గండికోట వీరభద్ర రావు (సర్పంచ్), ఇల్లపల్లి సతీష్, కొవ్వూరి వెంకట రామారెడ్డి, మేడపాటి ఆనందరెడ్డి, సర్పంచ్ సత్యంశెట్టి వెంకటరమణ (కాపవరం), కర్రి త్రినాధ్ రెడ్డి, సత్తి హరిప్రసాద్ రెడ్డి, సత్తి నాగిరెడ్డి (రాజా) తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఎన్టీఆర్‌కు తక్షణమే భారతరత్న ప్రకటించాలి

- ఎన్టీఆర్ అభిమానులను విస్మరిస్తున్న టిడిపి నేతలు
- అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆగ్రహం




**విజయవాడ జూలై 12:-** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కి తక్షణమే ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని అఖిల భారత ఎన్.టి.ఆర్. అభిమాన సంఘం, ఆంధ్రప్రదేశ్ డిమాండ్ చేసింది.విజయవాడ మహానాడు రోడ్డు లోని కార్యాలయంలో అఖిల భారత ఎన్.టి.ఆర్. అభిమాన సంఘం ఉపాధ్యక్షులు వడ్డేల్లి సాంబశివరావు అధ్యక్షతన అఖిల భారత ఎన్.టి.ఆర్. అభిమాన సంఘం, ఆంధ్రప్రదేశ్ సమావేశం మన్నె సోమేశ్వరరావు నేతృత్వంలో శనివారం ఉదయం అభిమానుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని శ్రీకాకుళం నుంచి చిత్తూరు జిల్లా వరకు గల ఉమ్మడి 13 జిల్లాల కు చెందిన అభిమానులు పలువురు హాజరయ్యారు. ప్రధానంగా తెలుగు దేశం వ్యవస్థాపకులైన ఎన్.టి.అభిమానులకు పార్టీలోనూ, ప్రభుత్వం లోనూ తగు ప్రాధాన్యత కల్పించాలని కోరారు.విజయవాడ విమానాశ్రయానికి ఎన్.టి.రామారావు విమానాశ్రయంగా పేరు పెట్టాలని సమావేశం కోరింది. తెలుగుదేశం పార్టీ మహానాడు ప్రతి ఏడాది మే 28 వ తేదీనే జరపాలని సమావేశం కోరింది.కడపలో జరిగిన మహానాడు లో పార్టీ వ్యవస్థాపకులు, ఎన్.టి.రామారావు కి భారతరత్న ఇవ్వాలని తీర్మానం చేయకపోవటం శోచనీయమని సమావేశంలో పాల్గొన్న అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు.తెలుగుదేశం పార్టీ అధినాయకులు పార్టీ వ్యవస్థాపకులైన ఎన్.టి.ఆర్. అభిమానులను విస్మరించడం శోచనీయంమని, 43 సంవత్సరాల నుంచి పార్టీ కోసం సర్వస్వం త్యాగం చేసిన ఎన్.టి.ఆర్.అభిమానులను ఇప్పటికైనా పార్టీ గుర్తించాలని కోరారు.కొత్తగా పార్టీలోకి వచ్చినవారికి తగు ప్రాధాన్యత ఇచ్చి పదవులు ఇస్తున్న పార్టీ అధిష్టానం అభిమానులను మాత్రం పట్టించుకోవటం లేదని అభిమానులు వాపోతున్నారు.అభిమానులు అంటే వేరెవ్వరో కాదనీ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులే ఎన్.టి.ఆర్. అభిమానులు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన అభిమానులను మాత్రం పట్టించుకోవటం లేదని పలువురు అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఎన్.టి.ఆర్. అభిమానులు ఎస్ ఎల్ ఎన్.స్వామి, డా.కె.ప్రభాకర రావు, ఏ. సాంబశివరావు,ఏం. వెంకటేశ్వరరావు, కె.వెంకటేశ్వర రావు లతో పాటు దాదాపు 50 మంది అభిమానులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వానికి పూర్తి వ్యతిరేకత

**● ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి ● వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**



**రాయచోటి జూలై 12:-** కూటమిఏడాది పాలన మోసాల మయంగా మారిందని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం రాయచోటి పట్టణము ఎస్ ఎన్ కాలనీ యందున్న వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో రాయచోటి మున్సిపాలిటీ వైఎస్ఆర్ సిపి కమిటీలు,అనుబంధాల విభాగాలు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలతో చంద్రబాబు ష్యురిటీ ..మోసం గ్యారంటీ .. చంద్రబాబూస్ రీకాలింగ్ మ్యానిఫెస్టో మావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం ,మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, పట్టణ అధ్యక్షుడు నవాజ్, పార్టీ నాయకులతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చక అన్ని వర్గాల ప్రజలను మోసాగిస్తున్నారన్నారు. జగన్ చేస్తున్నవే కాకుండా అంతకు మించి ఇస్తానని.. జగన్‌కన్నా ఎక్కువ చేస్తానని ఎన్నికల ముందు చంద్రబాబు చెప్పారని, బాండ్లు ఇచ్చి, ప్రలోభాలు పెట్టి ప్రజలను పచ్చి మోసం చేశారన్నారు.ఆడబిడ్డ నిధి', 'నిరుద్యోగ భృతి', 'అన్నదాత సుఖీభవ', 20 లక్షల ఉద్యోగాల కల్పన ,నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయలేదన్నారు. చంద్రబాబు పాలనతో ప్రతి కుటుంబానికి జరిగిన నష్టం ఎంత? చంద్రబాబు మోసాలపై ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఇచ్చిన హామీల రిబ్బన్ కూడా కట్ చేయకుండా అన్నీ అమలు చేశామని చంద్రబాబు చెబుతున్నారన్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే, నాలుక మందం అంటుండడం బాధాకరమన్నారు. రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో'.. అదే తెలుగులో.. 'చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ..' అనే కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పరిధిలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను ఆయన కోరారు. వైఎస్సార్‌సీపీ కేడర్‌కు, అభిమానులుకు సంక్షేమ కార్యక్రమాలను విస్తరించవద్దని టీడీపీనేతలు చెపుతున్నారని , కానీ వైఎస్ఆర్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు, వారి రాజకీయాలతో సంబంధాలు లేకుండాఅర్హతే ఆధారంగా ప్రజలకు పారదర్శకంగా పథకాలు అందాయని శ్రీకాంత్ రెడ్డి గుర్తు చేశారు.**ప్రభుత్వ వైఫల్యాలపై క్యూ ఆర్ కోడ్ తో ప్రజలకు వివరించాలి** క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే ప్రజాగళం, సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ హామీలు వస్తాయన్నారు అంతే కాకుండా చంద్రబాబు చేసిన దగా, పచ్చి మోసం వివరాలు కూడా వస్తాయన్నారు. గత ఏడాది ఇవ్వకుండా ఎగ్గొట్టింది ఎంత? ఇక ఈ ఏడాది రావాల్సిన మొత్తం ఎంత? అనేది కూడా తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి, వైఎస్ఆర్ సిపి మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమి హారూన్ బాష, పట్టణ మాజీ అధ్యక్షుడు రియాజర్ రెహమాన్,జాకీర్,ఎస్ పి ఎస్ రిజ్వాన్, జిన్నా షరీఫ్, మాజీ ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాడ్డి,బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, కౌన్సిలర్లు కొలిమి ఛాన్ బాష, సాదిక్,షబ్బీర్,గౌస్ ఖాన్, రౌనక్, ఫయాజ్ అహమ్మద్, ఇర్ఫాన్, సుగవాసి శ్యామ్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, మహేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకోండి

**- రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్**



**కర్నూలు ప్రతినిధి,జూలై 12:** హజ్ యాత్ర-2026కు వెళ్లాలనుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్ ఒక ప్రకటనలో కోరారు. ఆసక్తిగల వారి పాస్‌పోర్ట్ 2026 డిసెంబర్ 31వరకు చెల్లుబాటు అవ్వాల్సి ఉంటుందన్నారు. యాత్రికులందరూ విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రంను తమ మొదటి ప్రాధా న్యతగా ఎంచుకోవాలని తెలిపారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుండి హజ్ యాత్రకు వెళ్లే ప్రతి యాత్రికునికి కూటమి ప్రభుత్వం రూ.1లక్ష ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఆసక్తిగల యాత్రికులు రాష్ట్రానికి కేటాయించిన పూర్తి కోటాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# విద్యుత్ స్తంభాలు ఎత్తుతుండగా గాయాలు

**రుద్రవరం, జూలై 12:** విద్యుత్ స్తంభాలు ఎత్తుతు ఒడగా మిషన్ తగులుకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. గ్రామస్థులు వివరాల మేరకు శనివారంపెద్ద కంబలూరు మెట్ట సమీపంలో విద్యుత్ స్తంభాలు ఎత్తుతుండగా సిరివెళ్ల మండలం గోవింద పల్లె గ్రామానికి చెందిన రంగన్న అనే వ్యక్తికి స్తంభాలు ఎత్తే మిషన్ తగులుకొని తీవ్రంగా గాయపడ్డారన్నారు. దీంతో అతన్ని వెంటనే రుద్రవరం 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అన్నారు.

# కోర్టులో మీరు ప్రదర్శించే నిబద్ధత, నిజాయితీ,వృత్తి నైపుణ్యం చాలా ముఖ్యం

**● జిల్లాలోని కోర్టు విధులు నిర్వహిస్తున్న పోలీసులతో సమావేశమైన జిల్లా అదనపు ఎస్పీ యం.వెంకటాద్రి**



**రాయచోటి, జులై 12:-** జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో, రాష్ట్ర డిజిపి హరిష్ కుమార్ గుప్తా మరియూ జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు, శనివారం జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి , కోర్టు కానిస్టేబుళ్ళు, కోర్టు హెడ్ కానిస్టేబుళ్లు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్లు, జిల్లా లీగల్ లైజన్ యూనిట్ సభ్యులతో సమావేశం నిర్వహించారు.జిల్లా పోలీసులకు సంబంధించి, అన్ని చట్టపరమైన చర్యలపై నిరంతర కృషి, సమన్వయం, మరియు పర్యవేక్షణ కోసం చట్టపరమైన అనుసంధాన విభాగం రాష్ట్ర డిజిపి గారి ఆదేశాల మేరకు సృష్టించబడింది. ఇందులో విచారణ లోని కేసులు (పిటి కేసులు) బెయిల్ దరఖాస్తులు, అప్పీళ్లు, కోర్టు ప్రక్రియలు, మరియు ప్రాసిక్యూషన్ కు సంబంధాలు ఉన్నాయి. ఈ విభాగం జిల్లా ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణలో జిల్లా స్థాయిలో చట్టపరమైన కేంద్రంగా పనిచేస్తుంది.ఈ సందర్భంగా జిల్లాలో కోర్టు విధులు నిర్వహిస్తున్న పోలీసులతో అదనపు ఎస్పీ, (పరిపాలన) యం.వెంకటాద్రి మాట్లాడుతూ మిమ్మల్ని కలుసుకోవడం, మీతో మాట్లాడటం చాలా సంతోషంగా ఉంది. జిల్లాలో జరిగే అన్ని కోర్టుల లోని కేసులు, వాటి వివరాలు సాయంత్రం లోపల జిల్లా పోలీసు కార్యాలయానికి చేరాలని, రోజులో సమన్లు, వారెంట్లు, ఎన్ని తీసుకున్నారని, వాటి పురోగతిపై వివరాలు అడిగారు, జడ్జిమెంట్ కాపీ వచ్చినప్పుడు వాటి అప్పీల్ కు వెళ్ళుటకు కారణాలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ముద్దాయిని అరెస్టు చేసినప్పుడు బెయిల్ రిమాండ్ వివరాల గురించి సంబంధిత అధికారులకు జిల్లా పోలీసు కార్యాలయానికి తెలియజేయాలని సూచించారు.న్యాయ వ్యవస్థలో మీరు పోషిస్తున్న పాత్ర అత్యంత కీలకమైనది. కోర్టు కార్యకలాపాలు సజావుగా సాగడానికి, కోర్టుల గౌరవాన్ని నిలబెట్టడానికి మీ కృషి ప్రశంసనీయం. మీరు ప్రతిరోజూ కోర్టులకు హాజరయ్యే ప్రజలతో, న్యాయవాదులతో, న్యాయమూర్తులతో నేరుగా వ్యవహరిస్తారు. ఈ క్రమంలో, మీరు ప్రదర్శించే నిబద్ధత, నిజాయితీ, మరియు వృత్తి నైపుణ్యం చాలా ముఖ్యమైనవి. కేసుల విచారణకు అవసరమైన పత్రాలను సమర్పించడం నుండి, సాక్షులను కోర్టుకు హాజరుపరచడం వరకు, మీరు చేసే ప్రతి పనిలో ఖచ్చితత్వం మరియు సమయపాలన పాటించాలి. ప్రజలతో మర్యాదగా, సహనంతో వ్యవహరించండి. కోర్టుకు వచ్చే సామాన్య ప్రజలకు న్యాయ ప్రక్రియపై అవగాహన తక్కువగా ఉండవచ్చు. వారికి మీరు అందించే సహకారం, మీ స్నేహపూర్వక వైఖరి న్యాయ వ్యవస్థపై వారి నమ్మకాన్ని పెంచుతుంది. కోర్టు విధుల్లో సమయపాలన మరియు క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని అన్నారు. కేసుల విచారణకు ఇది చాలా అవసరమని తెలిపారు. కోర్టు ప్రాంగణంలో, కోర్టు వెలుపల కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కోర్టు అధికారులతో, న్యాయవాదులతో సమర్థవంతమైన సమన్వయం చేసుకోవడం ద్వారా కేసుల పురోగతికి సహాయపడాలని కోరారు. కోర్టుకు వచ్చే సాక్షులకు భద్రత కల్పించడం, వారికి అవసరమైన సహాయాన్ని అందించడం తమ విధి అని గుర్తు చేశారు. సాక్షులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాంగ్మూలం ఇచ్చే వాతావరణం కల్పించాలని సూచించారు. కేసులకు సంబంధించిన రికార్డులను పటిష్టంగా నిర్వహించడం చాలా కీలకమని, దీనివల్ల విచారణ ప్రక్రియ వేగవంతం అవుతుందని తెలిపారు. కోర్టు కానిస్టేబుళ్లు తమ వృత్తిని గౌరవంగా భావించాలని, న్యాయవ్యవస్థకు తమ సేవలు ఎంతో విలువైనవి అని గుర్తుంచుకోవాలని చెప్పారు. క్రమశిక్షణ మరియు సమర్థత మీ పనిలో ప్రధాన భాగాలు కావాలి. ఏదైనా సమాచారం అవసరమైనప్పుడు తక్షణమే పై అధికారులకు తెలియజేయండి. మీ విధులలో ఏవైనా సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఎస్పీ కి, లేదా నా దృష్టికి తీసుకురండి. మీరు జిల్లా పోలీసు వ్యవస్థలో ఒక అంతర్భాగం. మీ పనితీరు జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటంలో పరోక్షంగా దోహదపడుతుంది. మీ ఆరోగ్యం పట్ల, శ్రేయస్సు పట్ల కూడా శ్రద్ధ వహించండి. మీ అందరి సహకారంతో, జిల్లాలో న్యాయ పాలనను మరింత బలోపేతం చేయగలమని ఆశిస్తున్నానని, ఈ సమావేశం కోర్టు విధుల్లో పారదర్శకతను, సమర్థతను పెంచడానికి దోహదపడు తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిసిఆర్బి ఇన్స్పెక్టర్ యం. తులసీరాం, డిస్టిక్ లీగల్ లైజన్ యూనిట్ ఇన్స్పెక్టర్ ఏ, ఆదినారాయణ రెడ్డి, ఎస్ఐ రవికుమార్, జిల్లా వ్యాప్తంగా కోర్టు విధులు నిర్వహిస్తున్న పోలీసులు పాల్గొన్నారు.

# రూ.35 లక్షల నిధులతో పోలూరు గ్రామ అభివృద్ధి

**● నూతన రోడ్లు, డ్రైన్లు నిర్మించి శాశ్వత పరిష్కారం కల్పించిన మంత్రి ఎన్ యం డి ఫరూక్"**

**నంద్యాల జూలై 12:** మండలంలోని పోలూరు గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైన్ల సమస్యలను మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ గుర్తించి, గెలిచిన ఏడాది లోపలే వివిధ వీధుల్లో రూ.35 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణం పూర్తిచేయించి గ్రామ అభివృద్ధికి బాటలు వేశారు. ఆయన చొరవతో శాశ్వత పరిష్కా రం లభించిందని పోలూరు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.



# చంద్రబాబు హామీలకు లేదు ష్యూరిటీ..మోసాలే గ్యారెంటీ

**● గడికోట శ్రీకాంత్ రెడ్డి**

**గాలివీడు జులై 12 :-** గాలివీడు మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశం ఉత్సాహంగా భారీగా పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు, అభిమానులు బాబు ష్యురిటీ మోసం గ్యారెంటీ..రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలి మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం మండల,గ్రామ నాయకులతో కలసి పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేసిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి చంద్రబాబు హామీలకు ష్యురిటీ లేదని, మోసాలే గ్యారెంటీ అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం గాలివీడులో మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన గాలివీడు మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశంలో మాజీ ఎంఎల్ఏ, హిందూపురం వైఎస్ఆర్ సిపి పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం, మాజీ ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి,మండల ,గ్రామ నాయకుల తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని వైఎస్ఆర్ సిపి కమిటీలు, అనుబంధ విభాగాలు,సర్పంచ్ లు,ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలుకు ఈ కార్యక్రమంపై స్పష్టమైన దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు నయవంచన చేస్తున్నారని మండిపడ్డారు. ఓట్లు వేయించుకుని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేశారన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వడం లేదని, 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వడం లేదని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, ఉద్యోగాలు కల్పించకుండా, నిరుద్యోగ భృతి చెల్లింకుండా యువతను దగా చేశారన్నారు. చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీలో16 వేల టీచర్ పోస్టుల కోసం పెట్టారని, అదే జగన్ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 1.40 లక్షల శాశ్వత ఉద్యోగాలను కల్పించారన్నారు. 18 ఏళ్లు నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని ఏడాది దాటినా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పేదల కోసం పనిచేసి ప్రజల హృదయాలలో శాస్వితంగా నిలిచారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరిట ఒక వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారన్నారు. **హెూరెత్తిన జై జగన్ నినాదాలు** సమావేశం ప్రారంభం నుంచి ముగిసేంతవరకూ జై జగన్ నినాదాలతో సభ హెూరెత్తింది ఘనంగా నిర్వహించిన గాలివీడు మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశంగాలివీడు మండలంలో రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో ను విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు



# ఉచిత పథకాలు ఎవడబ్బ సొమ్ము !

అప్పులు చేసి అభివృద్ధి చేస్తున్నామన్న పాలకుల ధోరణి కారణంగా ..ఏటేటా రాష్ట్రాల్లో అప్పుల మూట పెరుగుతోంది. ఉచిత పథకాలే అభివృద్ధి అన్నచందంగా పాలన సాగుతోంది. అభివృద్ధి పక్కకుపోయింది. కేవలం పందేరాలు కొనసాగుతున్నాయి. విద్య,వైద్యరంగాలను విస్మరించారు. మంచినీటి సరఫరా సరిగా జరగడం లేదు. రోడ్ల విస్తరణ కానరావడం లేదు. దోమల నిర్మూలన అటకెక్కింది. పారిశుధ్యం పడకేసింది.గ్రామాల్లో ఆర్థిక కార్యకాలాపాలు సాగడం లేదు. ఈ క్రమంలో కొత్తకొత్త పథకాలతో ప్రజలకు దోచిపెడుతూ దానకర్ణుడిలా గొప్పలు చేసామని తెలుగు వల్లభులు చాటుకుంటున్నారు. చేతికి ఎముక లేదన్నట్లుగా పథకాలతో ఖజానాను ఊడ్చేస్తున్నారు. ఇదంతా అభివృద్ధిగా చూపుతూ..దేశమంతా ఇదే పాటించాలన్న డిమాండ్‌ను పెడుతున్నారు. ఉచిత విద్యుత్, కిలో రూపాయికే సన్న బియ్యం, ఉచిత బస్సు, ఇంటింటికీ పెన్షన్లు వంటి పథకాల జోరు కొనసాగుతోంది. వీటికి తోడు కులాల కుంపట్లు రగిలిస్తున్నారు. ఇవన్నీ అమలు చేయడానికి అప్పులు చేయడం, వడ్డీలకు మళ్లీ అప్పులు చేయడం, వివిధ రకాల్లో పన్నులు వడ్డించడం అలవాటయ్యింది. ఆదాయం పెచే శాఖలపై అదేపనిగా సమీక్షలు చేయడం చేస్తున్నారు. నిజానికి రైతులకు ఎంత ఉచిత విద్యుత్ అవసరమో లెక్కలేదు. ఎవరికి ఎంత పొలం ఉంది..వారికి ఎంత విద్యుత్ అసవరం.. వారు ఏ పంటలు పండిస్తున్నారో లెక్కలు తీయడం లేదు. ఉచిత విద్యుత్ పొందుతున్న వారిలో ఎందరు పంటలు పండిస్తున్నారు.. ఏ పంటలు పండిస్తున్నారు..అన్న లెక్కలు కూడా లేవు. కొందరు ఇతరత్రా పనులకు ఉచిత విద్యుత్‌ను ఉపయోగిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నిజానికి ఉచిత విద్యుత్‌ను కూడా లెక్కగట్టి ఇవ్వాలి. ఏ పంట పండిస్తారో చూడాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బులతో విద్యుత్ కొని ఇస్తున్నప్పుడు దానికి లెక్కా పత్రం ఉండాలి. ప్రజలను ఆదుకోవడం వేరు..ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను అమలు చేయడం ద్వారా తమను తాము గప్ప పాలకులుగా భావిస్తున్నారు. ఇప్పుడు ఖర్చు పెడుతున్న ప్రతిపైసా వీరి జేబులోంచి తీయడం లేదు. కనీసం ఒక్క రూపాయి కూడా ఇందులో కలపడంలేదు. రైతుభరోసా కావచ్చు...రుణమాఫీ కావచ్చు...ఇతర పథకాలు కావచ్చు..దుబారాను అరికట్టాలి. దూరదృష్టి లేకుండా పథకాల పేరుతో దుబారా చేస్తే నష్టపోయేది రాష్ట్రప్రజలే అని గుర్తించాలి. రూపాయికే కిలో బియ్యం అన్నది అర్థం లేని పథకంగా ఇప్పటికే గుర్తించాల్సింది. అయినా దానిని సమీక్షించడం లేదు. ఇలాంటి పథకాలు గుదిబండగా మారుతున్నాయి. ఓ రకంగా చెప్పాలంటే దళారీలకు దందాలు చేసే పథకంగా మారింది. ఇలాంటి పథకాల వల్ల ఆర్థిక దుర్భర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చే ప్రమాదం రాకుండా చూసుకోవాలి. ముఖ్యంగా ఉభయ తెలుగు రాష్ట్ర వల్లభులు దీనిపై పాఠాలు నేర్చుకోవాలి. జీతాలకు ఇవ్వలేక, అభివృద్ధి పనులు చేపట్టలేక, ఉన్నది ఉచితంగా దోచిపెడుతూ తామేదో ఘనకార్యం చేస్తున్నామనుకుంటున్న కాంగ్రెస్, కూటమి పాలకులు కళ్లు తెరవాలి. పథకాల కోసం కొత్తగా డబ్బుల వేట మొదలు పెట్టడం, అప్పులు చేయడం సరైనపని కాదని గుర్తించాలి. ఉన్న అప్పులను తీర్చడమెలా అన్నది పక్కన పెట్టి కొత్త అప్పులు చేయడమెలా అన్నదానిపైనా పాలకులు దృష్టి పెట్టడం దారుణం కాక మరోటి కాదు. పాలన అంటే పంచిపెట్టడం కాదని గుర్తించాలి. నగదు బదిలీలతో ప్రజలను మచ్చిక చేసుకుని ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తూ అధికారాన్ని గుప్పిట్లో ఉంచుకుని చేస్తున్న యత్నాలు విరమించుకోవాలి. ఉచిత పథకాలపై నెత్తీనోరు మొత్తుకుంటున్నా ఇద్దరు సిఎంలు వాటిని ఆపాలని ప్రయత్నించడం లేదు సరికదా అదేదో మహత్కార్యం చేసినట్లుగా ప్రకటనలు చేస్తున్నారు. ఇంకా ఆలస్యం చేయకుండా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత పథకాలపై కత్తెర వేయాలి. డబ్బుల పంపిణీని ఆపాలి. మరీ ముఖ్యంగా దుబారా పథకాలపై సమీక్షించాలి. ఇబ్బడి ముబ్బడిగా పోటీపడి కొనసాగిస్తున్న ఉచిత పథకాలను రద్దు చేయాలి. రైతుబంధు, రైతుల రుణ మాఫీలు, ఉచిత్ గొర్రెల పథకం, దళితబంధు వంటి పథకాల కారణంగా తెలంగాన అప్పుల్లో కూరుకుపోయింది. వీటిగురించి గొప్పలు చెప్పడం మానుకోవాలి. పథకాలు ఎంతమంచివైనా అర్హులకు సాయం అందించడంలో తప్పు లేదు. కానీ దుబారా పథకాలను కొనసాగిస్తే ప్రజలు ఊరికే వచ్చిన వాటిని తింటారు. తరవాత తిట్టడానికి కూడా వెనకాడరు. విపక్షాలు కూడా ఈ పథకాలపై చర్చించి దుబారాను అరికట్టాలని కోరాలి. లేకుంటే వారు కూడా ఇందుకు బాధ్యతులు కాగలరు. రూపాయికి కిలో సన్న బియ్యం, ఉచిత విద్యుత్, రైతుభరోసా, ఉచిత బస్సు వంటి పథకాలు ఇలా ఒక్కోటి చెప్పుకుంటూ పోతే..ఒక్కో పథకంలో ఎంతమంది పేదలు, అందులో అర్హులు ఉన్నారో లెక్క గట్టాలి. ప్రచారార్భాటాలు కాకుండా ప్రజలు తమంతగా తాము బాగుపడ్డామని చెప్పగలిగినప్పుడే సుపరి పాలన అందించిన వారం అవుతాం. 78 ఏళ్ల స్వాతంత్ర్యం తరవాత కూడా ఇంకా పేదలు అంటూ పాలన చేయడం సరికాదు. ప్రజల కష్టాలను కొంతయినా తగ్గించగలిగే నిర్ణయాలు మాత్రమే కావాలి. ప్రజలకు నేరుగా డబ్బులు పందేరం అన్నది వారిని సోమరులను తయారు చేసే ప్రయత్నం మాత్రమే కాగలదు. బంగారు పళ్లెంలో అన్నం పెట్టాలని ఎవరూ కోరుకోవడం లేదు. అన్నం తినగలిగేలా, గౌరవంగా బతికేలా వారి జీవితాలకు అడ్డం పడకుండా నిర్ణయాలు తీసకుంటే అదే మేలు. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు. ఎసి గదుల్లో కూర్చుని నిర్ణయాలు చేయడం..అవి ప్రజలకు చేరుతున్నాయో లేదో గమనించకపోవడం కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే విధంగా చేసేందుకు అవసరమైన కఠిన నిర్ణయాలు తీసుకుంటే మంచిది. అంతేగానీ కులాలు,మతాలు పేరుతో విభజించి పథకాలు అమలు చేయడం సరికాదు.

# సెకన్ పాటు ఆగిపోయిన ఇంధన స్విచ్‌లు

**•ప్రమాదం వెనక ఎలాంటి కుట్రకోణం లేదు •పక్షి ఢకొన్న ఆనవాళ్లు అసలే లేవు •ఎయిరిండియా ప్రమాదంపై 15పేజీల ప్రామిక నివేదిక**




**న్యూఢిల్లీ,జూలై12:** అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం పై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఈ ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. పక్షి ఢీకొన్న ఆనవాళ్లు కూడా కన్పించలేదని నివేదికలో తెలిపింది. 'విమానం ప్రయాణించిన మార్గానికి సమీపంలో పక్షులు ఎగరలేదు. పక్షి ఢీ కొన్న ఆనవాళ్లు కూడా గుర్తించలేదు. వాతావరణ సంబంధిత సమస్యలు కూడా లేవు. ఆకాశం కూడా క్లియర్‌గా ఉంది. విజిబిలిటీ బాగుంది. గాలి స్వల్పంగా వీస్తోందని తెలిపింది. అంతేకాదు, ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. విమానంపై దాడి జరిగినట్లు- చెప్పేందుకు ఎలాంటి ఆధారాలూ కనిపించలేదని వివరించింది. జూన్ 12న మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో గుజరాత్‌లోని అహ్మదా బాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 270 మంది మరణిం చారు. దుర్ఘటన జరిగి శనివారానికి సరిగ్గా నెల రోజులైంది. దీంతో ఇవాళ తెల్లవారుజామున ఈ ప్రమాద ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసింది. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడించింది. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు- మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చాడని నివేదికలో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని తెలిపింది. తర్వాత పైలట్లు మేడేకాల్ ఇచ్చారని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించిన ప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని వెల్లడించింది. ఈలోపే విమానం కూలిపోయిం దని పేర్కొంది. విమా నం టేకాఫ్ అయ్యాక సెకన్ల వ్యవధిలో ఇంధన కంట్రో ల్ స్విచ్‌లు ఆగిపోయినట్లు వెల్లడించింది. ఆ స్విచ్ ఎందుకు ఆఫ్ చేశావని ఒక పైలట్.. మరో పైలట్‌ను ప్రశ్నించాడని రిపోర్ట్‌లో పేర్కొంది. తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చినట్లు తెలిపింది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని ఏఏఐబీ తెలిపింది.ఈ రెండు స్విచ్‌లు ఒక సెకను తేడాతో ఒకదాని తర్వాత మరొకటి ఆగినట్లు నివేదికలో తెలిపింది. ప్రమాదానికి ముందు విమానం కేవలం 32 సెకన్ల పాటు గాల్లో ఉన్నట్లు- వెల్లడించింది. రన్‌వేకు కేవలం 0.9 నాటికల్ మైళ్ల దూరంలోని ఓ హాస్టల్ భవంతిపై విమానం కూలిపోయిందని నివేదిక వివరించింది. ఇంజిన్లు శక్తిని కోల్పోయిన తర్వాత ర్యామ్ ఎయిర్ టర్బైన్‌ను యాక్టివేట్ చేసినట్లు గుర్తించారు. ఇది యాక్టివేట్ అయినట్లు సీసీటీవీ దృశ్యాల్లో కన్పించిందని ఏఏఐబీ తమ నివేదికలో వెల్లడించింది. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలే దన్న ఏఏఐబీ, ఈలోపే విమానం కూలిపోయిందని వివరణ ఇచ్చింది. ప్రమాదానికి సంబంధించిన ఫొటో లు, వీడియోల పరిశీలన పూర్తి చేసినట్లు చెప్పింది. విమా నానికి సంబంధించి రెండు ఇంజిన్లను వెలికితీసినట్లు-, తదుపరి పరీక్షలకు కాంపోనెంట్స్‌ను గుర్తించామని పేర్కొంది. ఇంజిన్లను భద్రపరిచినట్లు తెలిపింది. ప్రమా దానికి ముందు ఇంధనం, బరువు సైతం పరిమితుల్లోనే ఉన్నాయని, విమానంలో ప్రమా దకరమైన వస్తువులు ఏమీ లేవని తన నివేదికలో స్పష్టం చేసింది. విమానంలో ఇంధనం కూడా స్వచ్ఛంగానే ఉందని, కలుషితమైన ఆనవాళ్లు లేవని తెలిపింది.

# చైనాపై ఆధారపడటమేనా




కీలకమైన ఖనిజాల సరఫరా గొలుసులో చైనా ప్రపంచం మొత్తంమీద ఆధిపత్యం వహిస్తోందన్న సంగతి అందరికీ తెలిసిందే. అరుదైన ఖనిజాలనుంచి 78 శాతం కేథోడ్లను, 85 శాతం ఏనోడ్లను, 70 శాతం బ్యాటరీ సెల్స్‌ను, 95 శాతం పెర్మనెంట్ మాగ్నెట్లను చైనా తయారు చేస్తోంది. చైనాలో 60 శాతం అరుదైన ఖనిజాలు ఉన్నాయి. అత్యంత శక్తివంతమైన భూఅయస్కాంత తయారీకి సంబంధించిన సాంకేతికతపై ప్రాపర్టీ హక్కులను చైనా తన సంరక్షణలో ఉంచుకుంది. అరుదైన ఖనిజాల ప్రాముఖ్యతను ఏనాడో చైనా గుర్తించింది. 1990 ప్రారంభంలో అమెరికా తన కీలకమైన ఖనిజాలను ప్రాసెస్ చేయడంపై దృష్టి పెట్టకుండా చైనాకు ఎగుమతి చేయడం ప్రారంభించింది. ఇదే చైనాకు ఖనిజాలపై గుత్తాధిపత్యం సాధించడానికి అవకాశం కల్పించింది. ప్రాసెసింగ్ విషయానికి వస్తే ప్రపంచం మొత్తం మీద నికెల్‌లో 35 శాతం చైనా ప్రాసెస్ చేస్తోంది. 50 నుంచి 70 శాతం లిథియమ్, కోబాల్ట్, 90 శాతం అరుదైన ఖనిజాలను ప్రాసెస్ చేస్తోంది. గెలీయమ్, జెర్మేనియమ్ తదితర అరుదైన ఖనిజాల ఎగుమతులు, సరఫరాలపై చైనా గత ఏడాది కాలంగా ఆంక్షలు విధిస్తోందన్న విమర్శలు కూడా ఉన్నాయి. అయితే ఈ ఆంక్షలను చైనా ఇటీవల మరింత కఠినతరం చేసింది. ఆధునిక యుగ పరిశ్రమలకు ఎంతో అవసరమైన ఈ అరుదైన ఖనిజాల తవ్వకం, శుద్ధి చేయడంపై చైనా తన గుత్తాధిపత్యాన్ని భౌగోళిక, రాజకీయ బేరసారాల పాచికగా ఉపయోగిస్తోంది. అమెరికా తన ప్రధాన శత్రువే అయినప్పటికీ, ఈ ఖనిజ మూలకాల ఎగుమతి, సరఫరాను మరింత కట్టుదిట్టం చేయడంతో భారత్‌తోపాటు మిగతా దేశాలు అనుకోని కష్టనష్టాలను ఎదుర్కోవలసి వస్తోంది.చైనా తన సరఫరాను ఆయుధీకరణగా మారుస్తోందని భారత ప్రధాని నరేంద్ర మోడీ చైనాను ఇటీవల హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే ఈ అపురూప ఖనిజాల తవ్వకం, ప్రాసెస్ వంటి విధానాలను ప్రోత్సహించే విషయంలో ఎదురవుతున్న సవాళ్లకు భారత్ తనకు తానే చాలా ఆలస్యంగా మేల్కొంది. కానీ ఇది అంత సులువైన విషయం కాదు. పురోగతి చాలా మందగమనంలా సాగుతోంది. అందు వల్ల మిగతా దేశాల మాదిరిగానే భారత్ కూడా సమీప కాలంలో చైనాపైనే ఆధారపడక తప్పదు. అరుదైన భూ మూలకాలు అంటే వాటి లభ్యత బట్టి కాదు. వాటిని వెలికితీసి ఉపయోగానికి అనువుగా శుద్ధి చేయడమే క్లిష్టతరమైన ప్రక్రియ. ఇది ఎంతో వ్యయంతో కూడుకున్నదే కాక, అత్యధిక కాలుష్యానికి దారితీసే ప్రక్రియ.

# ప్లాస్టిక్ వద్దు.. పేపర్ బ్యాగే ముద్దు

**•ఏటా జూలై 12న పేపర్ బ్యాగ్ దినోత్సవం**






**న్యూఢిల్లీ,జూలై12:** భూమిలో త్వరగా కరిగిపోయే పేపర్ బ్యాగ్‌ల పేరు మీద ఓ దినోత్సవాన్ని జరిపే పరిస్థితులు ఈ రోజుల్లో ఉన్నాయి. కారణం కాలుష్యం. ఇందుకు సంబంధించి కొన్ని కఠిన వాస్తవాలు తెలుసుకోవాలి. ప్రతి సంవత్సరం జులై 12న ప్రపంచ దేశాలన్నీ పేపర్ బ్యాగ్ దినోత్సవాన్ని జరుపు తున్నాయి. తెల్లారితే చాలు... మనం ఏ షాపుకి వెళ్లినా... కూరగాయల కోసం, టిఫిన్ల కోసం వెళ్లినా ..ప్లాస్టిక్ లేదా పాలిథిన్ కవర్లలోనే ఐటెమ్స్ ఇస్తుంటారు. వాడి పారేశాక... అవి భూమిలో కరగవు. కొన్ని వేలు, లక్షల సంవత్సరాలు కరగకుండా అలాగే ఉంటాయి. ఫలితంగా సముద్రాలు, నదులు, డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోతున్నాయి. చివరకు సముద్రాల్లో చేపల కంటే ప్లాస్టిక్ కవర్లే ఎక్కువనే రోజులు వచ్చేలా ఉన్నాయి. ఈ పాలిథిన్ కవర్ల బదులు మనమే పేపర్ బ్యాగులు వాడితే బాగుంటుందనే ప్రచారం మొదలైంది. వీటి వల్ల పర్యావరణానికి కాలుష్యం పెద్దగా ఉండదు. పైగా... ఇవి భూమిలో త్వరగా కరిగిపోతాయి. ప్రతి సంవత్సరం ఈ రోజున స్కూళ్లు, కాలేజీలు, యూనివర్శిటీల్లో పేపర్ బ్యాగుల వాడకం పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే పాలిథిన్ కవర్ల వల్ల కలిగే నష్టాలను వివరిస్తారు. అలాగే కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా ప్రజలను పేపర్ బ్యాగులు వాడమని ప్రోత్సహిస్తాయి. ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తాయి.అమెరికాకి చెందిన ఫ్రాన్సిస్ వోల్లే మొదటిసారి పేపర్ బ్యాగ్ యంత్రాన్ని తయారుచేశారు. ఓ రకమైన కలపతో ఈ బ్యాగులను తయారుచేస్తారు. 1871లో మార్గరెట్ నైట్... మరో యంత్రం చేశారు. అది ఫ్లాట్ బాటమ్ పేపర్ బ్యాగ్స్ తయారుచేసింది. ఆమెను గ్రాసరీ బ్యాగ్ మాతృమూర్తిగా పిలుస్తారు. ఇలా కాలక్రమంలో రకరకాల యంత్రాలు వచ్చి... మంచి పేపర్ బ్యాగులు తయారవుతున్నాయి.పేపర్ బ్యాగులు పర్యావరణానికి హాని చెయ్యవు. వీటిని వాడటం చాలా ఈజీ. వీటిలో ప్యాకింగ్ తేలిగ్గానే ఉంటుంది. ఇవి చూసేందుకు చాలా అందంగా ఉంటాయి. ఇవి భూమిలో విష వ్యర్థాలను వదలవు. వీటిని వాడేశాక... న్యూస్ పేపర్లు, మేగజైన్లు, పుస్తకాలుగా రీసైక్లింగ్ చెయ్యవచ్చు. గతేడాది 2022 నాటికి యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలంటూ 2017లో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఆచరణలో అది అమలు కావడం లేదు. మన దగ్గర మార్కెట్‌లోకి వస్తున్న ప్లాస్టిక్‌లో 80 శాతం తిరిగి సముద్రంలోకి చేరుతుంది. ప్లాస్టిక్ నియంత్రణ, డిస్పోజల్‌కు సరైన పద్ధతులు అమలు చేయకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతోంది.



# జో రూట్ ప్రపంచ రికార్డ్

## •అత్యధిక క్యాచ్‌లు తీసుకున్న జో రూట్

టెస్ట్ క్రికెట్ చరిత్రలో కేవలం నలుగురు ఆటగాళ్ళు మాత్రమే 200ం క్యాచ్‌లు తీసుకున్నారు. ఇంగ్లాండ్‌కు చెందిన జో రూట్ ఇప్పుడు ఈ జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. అది కూడా రాహుల్ ద్రవిడ్ పేరిట ఉన్న ప్రపంచ రికార్డును బద్దలు కొట్టి.. నంబర్ వన్‌గా నిలిచాడు.లార్డ్స్ వేదికగా భారత్ తో జరిగిన 3వ టెస్ట్ మ్యాచ్ లో జో రూట్ టీమిండియా బ్యాట్స్ మన్ కరుణ్ నాయర్ ను క్యాచ్ తో పట్టుకున్నాడు. ఈ క్యాచ్ తో టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక క్యాచ్ లు పట్టిన ఫీల్డర్ గా జో రూట్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. గతంలో ఈ రికార్డు భారత మాజీ కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ పేరిట ఉండేది. 301 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో ఫీల్డింగ్ చేసిన ద్రవిడ్ మొత్తం 210 క్యాచ్‌లు పట్టి ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇప్పుడు జో రూట్ ఈ రికార్డును బద్దలు కొట్టడంలో విజయం సాధించాడు. జో రూట్ ఇప్పటివరకు 156 టెస్ట్ మ్యాచ్‌లు ఆడి, 296 ఇన్నింగ్స్‌లలో ఫీల్డింగ్ చేశాడు. ఈ సమయంలో, అతను తీసుకున్న క్యాచ్‌ల సంఖ్య సరిగ్గా 211లి. దీనితో, టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యధిక క్యాచ్‌లు తీసుకున్న ఫీల్డర్‌గా జో రూట్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో అత్యధిక క్యాచ్‌లు పట్టిన ప్రపంచ రికార్డు శ్రీలంక మాజీ కెప్టెన్ మహేల జయవర్ధనే పేరిట ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌లో 768 ఇన్నింగ్స్‌లలో (టీ20ంటెస్ట్ంవన్డే) ఫీల్డింగ్ చేసిన జయవర్ధనే మొత్తం 440 క్యాచ్‌లు పట్టడం ద్వారా ఈ ప్రపంచ రికార్డును నెలకొల్పాడు.

# కరుణ్ నాయర్ తన స్థానాన్ని నిలబెట్టుకోవాల్సిందే



ఎనిమిదేళ్ల తర్వాత టీమిండియాలోకి తిరిగి వచ్చిన కరుణ్ నాయర్ ఇప్పటివరకు ఇంగ్లాండ్ పర్యటనలో తన బ్యాటింగ్‌తో ఆకట్టుకోలేకపోయాడు. అతనిపై అభిమానులకు చాలా అంచనాలు పెట్టుకున్నారు. కానీ కరుణ్ నాయర్ వాళ్ల ఆశల మీద నీళ్లు చల్లాడు. కరుణ్ నాయర్ ఐదు ఇన్నింగ్స్‌లలో ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోయాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో మొత్తం 13 సెంచరీలు నమోదయ్యాయి. అందులో శుభ్‌మన్ గిల్ ఒక డబుల్ సెంచరీ కూడా ఉంది. కానీ కరుణ్ నాయర్ బెస్ట్ స్కోరు కేవలం 40 పరుగులు మాత్రమే. ఈ టెస్ట్ సిరీస్‌లో భారత ఆటగాడు ఐదు ఇన్నింగ్స్‌లలో కేవలం 23.40 సగటుతో 117 పరుగులు మాత్రమే చేశాడు. ఈ రెండు జట్ల మధ్య జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో కరుణ్ నాయర్ ఖాతా కూడా ఓపెన్ చేయలేకపోయాడు. రెండో ఇన్నింగ్స్‌లో 20 పరుగులు చేశాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో కూడా కరుణ్ నాయర్ నుంచి పెద్ద ఇన్నింగ్స్ ఆశించారు. కానీ తను టీమిండియా అభిమానులను నిరాశపరిచాడు. టీమిండియా ఈ మ్యాచ్‌ను 336 పరుగుల తేడాతో గెలిచినప్పటికీ, నాయర్ మొదటి ఇన్నింగ్స్‌లో 31 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 26 పరుగులు మాత్రమే చేశాడు.మూడో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో అతను 40 పరుగులు చేశాడు.. ఇది ఈ సిరీస్‌లో అతని బెస్ట్ స్కోరు. కరుణ్ నాయర్‌కు వరుసగా ఛాన్సులు వస్తున్నాయి కానీ అతను వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నాడు. కరుణ్ నాయర్ టీమిండియాలోకి 8 ఏళ్ల తర్వాత రీఎంట్రీ ఇచ్చాడు. అతను టెస్ట్ క్రికెట్‌లో ట్రిపుల్ సెంచరీ కూడా సాధించాడు. అంతకుముందు ఈ భారత బ్యాట్స్‌మెన్ దేశీయ క్రికెట్‌లో చాలా బాగా రాణించాడు. అతను కర్ణాటక టీం తరపున ఆడి భారీ పరుగులు సాధించాడు. కానీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి తిరిగి వచ్చిన తర్వాత అతని ఫామ్ పడిపోయింది. కరుణ్ నాయర్ అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్ గణాంకాల విషయానికి వస్తే.. అతను 9 మ్యాచ్‌లలో 44.63 సగటుతో 491 పరుగులు చేశాడు. అతని బెస్ట్ స్కోరు 303 నాటౌట్. ఇంగ్లాండ్ మీద అతను 6 మ్యాచ్‌లలో 8 ఇన్నింగ్స్‌లలో 62.42 సగటుతో 437 పరుగులు చేశాడు.టీమిండియా తరపున కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లలో 120.20 స్ట్రైక్ రేట్‌తో 601 పరుగులు సాధించాడు.ఒక డబుల్ సెంచరీ, రెండు సెంచరీలు ఉన్నాయి. అంతేకాకుండా, రిషబ్ పంత్ కూడా అద్భుతంగా రాణించి ఇంగ్లాండ్ బౌలర్లను ఇబ్బంది పెట్టాడు. అతను రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ సిరీస్‌లో భారత ఆటగాళ్లు యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ కూడా సెంచరీలు సాధించారు. కరుణ్ నాయర్ టీమిండియాలో తన స్థానాన్ని నిలబెట్టుకోవాలంటే ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో పెద్ద స్కోరు చేయడం తనకు చాలా ముఖ్యం.

# కపిల్ దేవ్‌ను దాటేసిన బుమ్రా



లార్డ్స్ టెస్ట్‌లో జస్ప్రీత్ బుమ్రా భారత ఫాస్ట్ బౌలర్లకు ఇప్పటివరకు కలలో కూడా సాధ్యం కాని దాన్ని నిజం చేశాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంగా రెండో టెస్ట్‌కు దూరంగా ఉన్న బుమ్రా, మూడో టెస్ట్ రెండో రోజు ఉదయం బంతి పట్టుకోగానే ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌లపై సునామీలా విరుచుకుపడ్డాడు. అతను ఈ ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీయడమే కాకుండా దిగ్గజ బౌలర్ కపిల్ దేవ్ రికార్డును కూడా బద్దలు కొట్టాడు.లార్డ్స్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టి, జస్ప్రీత్ బుమ్రా తన కెరీర్‌లో 15వ ఐదు వికెట్ల ఘనతను పూర్తి చేసుకున్నాడు. దీనిలో స్పెషాలిటీ ఏంటంటే.. ఇది విదేశీ గడ్డపై బుమ్రా 13సార్లు ఐదు వికెట్లు తీసిన ఘనతను సాధించాడు. దీంతో అతను కపిల్ దేవ్‌ను వెనక్కి నెట్టాడు. కపిల్ దేవ్ పేరు మీద 12 సార్లు ఐదు వికెట్లను తీసిన ఘనత సాధించిన రికార్డు ఉంది. ఇప్పుడు బుమ్రా విదేశీ గడ్డపై అత్యధిక సార్లు ఐదు వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు.విదేశీ గడ్డపై అత్యధిక ఐదు వికెట్ల ఘనతలు సాధించిన వారిలో జస్ప్రీత్ బుమ్రా టాప్ ప్లేసులో ఉన్నాడు. బుమ్రా తర్వాతి స్థానంలో భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ఉన్నాడు. అతను విదేశీ గడ్డపై 12 సార్లు ఐదు వికెట్లు తీశాడు. మూడో స్థానంలో భారత అత్యుత్తమ స్పిన్నర్లలో ఒకరైన అనిల్ కుంబ్లే నిలిచాడు.. తను 10 సార్లు ఈ ఫీట్‌ను నమోదు చేసుకున్నాడు. ఇక నాలుగో స్థానంలో టీమిండియా సీనియర్ పేసర్ ఇషాంత్ శర్మ ఉన్నాడు. అతను 9 సార్లు ఈ ఘనతను సాధించాడు.లార్డ్స్ మైదానంలో ఏదో ఒక రికార్డును తమ పేరు మీద నమోదు చేసుకోవాలని ప్రతి క్రికెటర్ కలలు కంటారు. కానీ బుమ్రా ఈ మైలురాయిని చేరుకున్న తర్వాత కూడా చాలా సైలెంటుగా కనిపించాడు. శుక్రవారం ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ సందర్భంగా తన స్పెల్‌లో జోఫ్రా ఆర్చర్‌ను అవుట్ చేసి అతను ఐదు వికెట్లు పూర్తి చేసుకున్నాడు. అది బుమ్రాకు ఆ ఉదయం లభించిన నాలుగో వికెట్. తన అద్భుతమైన బౌలింగ్ సాయంతో భారత్ ఇంగ్లాండ్‌ను 387 పరుగులకే కట్టడి చేసింది.రెండో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్ 4 వికెట్ల నష్టానికి 251 పరుగులతో ముందుకు సాగింది. జామీ స్మిత్, బ్రైడాన్ కార్స్ హాఫ్ సెంచరీలు సాధించారు. అయితే, ఆ తర్వాత ఇంగ్లాండ్ జట్టు భారత బౌలర్ల ముందు తడబడింది.

# సెంచరీతో చరిత్ర సృష్టించిన కేఎల్ రాహుల్



ఇంగ్లండ్ గడ్డపై టీమిండియా స్టార్ ఓపెనర్ కేఎల్ రాహుల్ దుమ్మురేపుతున్నాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో రెండో సెంచరీ నమోదు చేశాడు. లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో సింగిల్ తీసిన రాహుల్.. 176 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. అద్భుతమైన బ్యాటింగ్‌తో కీలక భాగస్వామ్యాలతో రాహుల్ జట్టును ఆదుకున్నాడు. అయితే సెంచరీ పూర్తయిన వెంటనే షోయబ్ బషీర్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. కరుణ్ నాయర్‌తో కలిసి రెండో వికెట్‌కు 61 పరుగులు జోడించిన రాహుల్.. రిషభ్ పంత్‌తో నాలుగో వికెట్‌కు 141 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.క్రికెట్ పుట్టిల్లు లార్డ్స్‌లో రాహుల్‌కు ఇది రెండో సెంచరీ. దాంతో ఓ అరుదైన రికార్డ్‌ను కేఎల్ రాహుల్ తన ఖాతాలో వేసుకున్నాడు. టెస్ట్‌ల్లో లార్డ్స్ వేదికగా రెండు శతకాలు నమోదు చేసిన తొలి ఆసియా ఓపెనర్‌గా నిలిచాడు. ఈ ఘనతను అందుకున్న రెండో బ్యాటర్‌గా చరిత్రకెక్కాడు. రాహుల్ కంటే ముందు టీమిండియా దిగ్గజ క్రికెటర్ వెంగ్‌సర్కార్ లార్డ్స్ వేదికగా మూడు సెంచరీలు బాదాడు. లార్డ్స్ వేదికగా కేఎల్ రాహుల్ తన తొలి శతకాన్ని 2021లో నమోదు చేశాడు. ఆ మ్యాచ్‌లో టీమిండియా 151 పరుగుల తేడాతో విజయం సాధించింది. విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్ వంటి దిగ్గజాలు లార్డ్స్ వేదికగా సెంచరీ అందుకోలేకపోయారు. లార్డ్స్ మైదానంలో భారత్ నుంచి 10 మంది బ్యాటర్లు మాత్రమే సెంచరీలు నమోదు చేసి హానర్ బోర్డులో తమ పేరును లిఖించుకున్నారు.ఓవరాల్‌గా కేఎల్ రాహుల్‌కు ఇది 10వ టెస్ట్ సెంచరీ కాగా.. ఇంగ్లండ్ గడ్డపై నాలుగో టెస్ట్ శతకం. దాంతో ఇంగ్లండ్ గడ్డపై మూడు సెంచరీలు సాధించిన తొలి భారత ఓపెనర్‌గా రాహుల్ నిలిచాడు. గ్రేమ్ స్మిత్(5 సెంచరీలు) తర్వాత 2000 నుంచి ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక సెంచరీలు బాదిన విదేశీ ఓపెనర్‌గా రికార్డ్ అందుకున్నాడు. రాహుల్ సాధించిన 10 టెస్ట్ సెంచరీల్లో 9 శతకాలు విదేశీ గడ్డపైనే నమోదు చేయడం గమనార్హం. ఇందులో ఇంగ్లండ్ గడ్డపై నాలుగు, దక్షిణాఫ్రికాలో రెండు, ఆస్ట్రేలియా, శ్రీలంక, వెస్టిండీస్‌లలో ఒక్కో సెంచరీలు ఉన్నాయి. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు 5 ఇన్నింగ్స్‌లు ఆడిన రాహుల్ 42, 137,2, 55, 100 పరుగులతో రాణించాడు.

# కీరన్ పొలార్డ్ సూపర్ ఇన్నింగ్స్

మేజర్ లీగ్ క్రికెట్ 2025 టోర్నమెంట్‌లో ఎంఐ న్యూయార్క్ జట్టు ఫైనల్‌కు చేరుకుంది. ఛాలెంజర్ మ్యాచ్‌లో టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టును 7 వికెట్ల తేడాతో ఓడించి ఎంఐ న్యూయార్క్ రెండో సారి టైటిల్ మ్యాచ్‌కు అర్హత సాధించింది. డల్లాస్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఎంఐ న్యూయార్క్ టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. ముందుగా టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టు బ్యాటింగ్ చేసింది. టెక్సాస్ సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 166 పరుగులు చేసింది. సూపర్ కింగ్స్ బ్యాటర్లలో కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్(42 బంతుల్లో 59 పరుగులు), అకీల్ హుస్సేన్(32 బంతుల్లో 55 పరుగులు), డొనొవాన్ ఫెరీరా(20 బంతుల్లో 32 పరుగులు) రాణించారు. ఈ ముగ్గురి ఇన్నింగ్స్ కారణంగా టెక్సాస్ సూపర్ కింగ్స్ 5 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేయగలిగింది. ఎంఐ న్యూయార్క్ బౌలర్లలో ట్రిస్టన్ లస్ 3 వికెట్లు పడగొట్టగా.. రిషిల్ ఉగార్కర్ 2 వికెట్లు తీశాడు. అనంతరం 167 పరుగుల లక్ష్యంలో న్యూయార్క్ జట్టు బరిలోకి దిగగా.. ఆరంభంలోనే క్వింటన్ డికాక్(6) రూపంలో కీలక వికెట్ ను కోల్పోయింది. వన్ డౌన్ బ్యాటర్ మైఖేల్ బ్రేస్ వెల్(8) కూడా పూర్తిగా విఫలమయ్యాడు. ఓపెనర్ మోనాంక్ పటేల్ 39 బంతుల్లో 49 పరుగులు చేశాడు. దీనితో పాటు నికోలస్ పూరన్ 36 బంతుల్లో అజేయంగా 52 పరుగులు చేశాడు. ఎంఐ న్యూయార్క్ స్టార్ బ్యాటర్ కీరన్ పొలార్డ్ దంచి కొట్టడంతో విజయం సొంతమైంది. పొలార్డ్ 22 బంతుల్లోనే 213.64 స్ట్రైక్ రేట్‌తో 47 పరుగులు చేశాడు. ఐపీఎల్ లాగే ఇప్పుడు మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో కూడా కీరన్ పొలార్డ్ సూపర్ కింగ్స్ ను ఓడించి జట్టుకు భారీ విజయాన్ని అందించి ఫైనల్‌కు చేర్చాడు. నికోలస్ పూరన్, కీరన్ పొలార్డ్ రెచ్చిపోవడంతో 19 ఓవర్లలో కేవలం మూడు వికెట్లు మాత్రమే కోల్పోయి ఎంఐ న్యూయార్క్ లక్ష్యాన్ని ఛేదించింది. టెక్సాస్ సూపర్ కింగ్స్ బౌలర్లలో అకీల్, జియా ఉల్ హక్, నూర్ అహ్మద్ తలో వికెట్ పడగొట్టారు.లీగ్ దశలో ఎంఐ న్యూయార్క్ ప్రదర్శన అంతగా ఆకట్టుకోనప్పటికీ.. వారు ఏదో విధంగా ప్లేఆఫ్స్‌కు చేరుకున్నారు. ఇప్పుడు వారు టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్టును ఓడించి ఫైనల్‌కు చేరుకున్నారు. జులై 13న(సోమవారం) వేకువ జామున 5.30 గంటలకు వాషింగ్టన్ ఫ్రీడమ్ జట్టుతో ఎంఐ న్యూయార్క్ జట్టు తలపడనుంది. వాషింగ్టన్ ప్రదర్శన మొదటి నుంచి బాగుంది. అందుకే ఫైనల్‌లో వారు గెలుపొందేందుకు ఫేవరేట్‌గా ఉన్నారు.



# టీ20 ప్రపంచ కప్ టోర్నీకి ఇటలీ మొదటిసారిగా అర్హత

టీ20 క్రికెట్ పరిచయం తర్వాత ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ప్రజాదరణ పొందుతోంది. మూడు గంటల్లోనే మ్యాచ్ ఉత్సాహంగా ముగుస్తుంది. కాబట్టి అనేక యూరోపియన్ దేశాలు క్రికెట్ ఆడేందుకు ఆసక్తిని చూపుతున్నాయి. వచ్చే ఏడాది భారత్, శ్రీలంక దేశాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న టీ20 ప్రపంచ కప్ టోర్నీకి ఇటలీ మొదటిసారిగా అర్హత సాధించింది. దీని ద్వారా ఇప్పటివరకు క్రికెట్ వైపు చూడని యూరోపియన్ దేశాలలో ఇటలీ అర్హత సాధించడం ఒక ప్రత్యేకత. టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్ కోసం యూరోపియన్ ప్రాంతీయ క్వాలిఫయర్ మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ఇటలీ, నెదర్లాండ్స్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఇటలీ నిర్దేశించిన 135 పరుగుల లక్ష్యాన్ని నెదర్లాండ్స్ జట్టు 16.2 ఓవర్లలో ఛేదించింది. దీని ద్వారా నెదర్లాండ్స్ జట్టు టీ20 ప్రపంచ కప్ టోర్నీకి నేరుగా అర్హత సాధించింది. నెదర్లాండ్స్ జట్టుపై ఇటలీ ఓడినప్పటికీ.. గ్రూప్‌లో 4 మ్యాచ్ లు ఆడిన ఇటలీ 2 విజయాలు, ఒక పరాజయం, ఒక ఫలితం తేలని మ్యాచ్‌తో 5 పాయింట్లు ఖాతాలో వేసుకుని పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో నిలవడం ద్వారా ముందంజ వేసింది.పాయింట్ల పట్టికలో స్కాట్లాండ్ జట్టుతో పోలిస్తే అధిక రన్ రేట్ సాధించిన ఇటలీ జట్టు ప్రస్తుతం టీ20 ప్రపంచ కప్ టోర్నీకి అర్హత సాధించింది. ఇదిలా ఉండగా.. గత 4 టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్లలో స్థానం సంపాదించిన స్కాట్లాండ్ జట్టు ప్రస్తుతం టీ20 ప్రపంచ కప్ టోర్నీకి అర్హత సాధించకుండానే నిష్క్రమించింది. మొత్తం 20 జట్లు 2026 టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో ఆడనున్నాయి. ప్రస్తుతం వరకు 15 జట్లు అర్హత సాధించాయి. ఇంకా ఈస్ట్ ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్ టోర్నమెంట్ నుంచి 3 జట్లు, ఆఫ్రికా క్వాలిఫయర్ ద్వారా రెండు జట్లు ప్రపంచ కప్ టోర్నమెంట్‌కు అర్హత సాధించనున్నాయి.ఈ నేపథ్యంలో మాజీ ఆస్ట్రేలియా టెస్ట్ క్రికెట్ ఆటగాడు జో బర్న్స్ ప్రస్తుతం ఇటలీ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు.

# ఎనర్జిటిక్ స్టార్ పాటకు రాక్ స్టార్ వాయిస్!



సౌత్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ గురించి తెలియని వారుండరు. ప్రస్తుతం ఇండియాలో ఉన్న స్టార్ మ్యూజిక్ డైరెక్టర్లలో అనిరుధ్ కూడా ఒకరు. చిన్న తనంలోనే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి మ్యూజిక్ డైరెక్టర్ గా తన సత్తా చాటారు అనిరుధ్. తన టాలెంట్ తో వచ్చి అవకాశాలను అందుకుంటూ సినిమా సినిమాకీ తన క్రేజ్ ను పెంచుకుంటూ పోతున్నారు. ప్రస్తుతం అనిరుధ్ చేతిలో ఎన్నో భారీ ప్రాజెక్టులున్నాయి. కింగ్‌డమ్, మ్యాజిక్, కూలీ, లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ, మదరాసీ, జన నాయగన్, ది ప్యారడైజ్, జైలర్2, కింగ్ లాంటి ఎన్నో క్రేజీ సినిమాలకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఓ వైపు మ్యూజిక్ డైరెక్టర్ గా చాలా బిజీగా ఉంటున్న అనిరుధ్, మరోవైపు సింగర్ గా కూడా పాటలు పాడటం, ఇంకోవైపు మ్యూజిక్ కాన్సర్ట్ లు నిర్వహిస్తూ ఎంతో బిజీగా ఉంటారనే విషయం తెలిసిందే. అయితే అనిరుధ్ ఎంత బిజీగా ఉన్నప్పటికీ తాను మ్యూజిక్ చేస్తున్న సినిమాలే కాకుండా పక్క మ్యూజిక్ డైరెక్టర్ కంపోజ్ చేసే ట్యూన్స్ కు కూడా గాత్రం అందిస్తారని తెలిసిందే. ఇప్పటికే ఎంతో మంది మ్యూజిక్ డైరెక్టర్లు ట్యూన్ చేసిన పాటలను పాడి తన గొంతుతో వాటిని నెక్ట్స్ లెవెల్ కు తీసుకెళ్లిన అనిరుధ్ ఇప్పుడు మరో సాంగ్ పాడటానికి రెడీ అవుతున్నట్టు తెలుస్తోంది. టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి ఫేమ్ పి. మహేష్ బాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో అనిరుధ్ ఓ సాంగ్ పాడనున్నట్టు సమాచారం. గత కొన్నాళ్లుగా ఈ సినిమాలో హీరో రామ్ ఓ సాంగ్ ను రాశారని వార్తలు రాగా, ఇప్పుడు పాటను అనిరుధ్ పాడటానికి ఒప్పుకున్నారని అంటున్నారు. ఆల్రెడీ దానికి సంబంధించిన వర్క్స్ జరుగుతున్నాయని, ఈ నెలాఖారు నాటికి ఆ స్పెషల్ సాంగ్ ను రిలీజ్ చేయాలని చూస్తున్నట్టు తెలుస్తోంది.ఇప్పటికే వివేక్– మెర్విన్ మ్యూజిక్ లో పలు పాటలు పాడిన అనిరుధ్ ఇప్పుడు మరోసారి రామ్ సినిమా కోసం పాడనున్నారంటున్నారు. అయితే ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో ఉపేంద్ర హీరో పాత్రలో నటించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మిస్తుండగా, ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతుంది.

# సప్తమి తప్పు చేసిందా...!



కన్నడ సినిమా పరిశ్రమ నుంచి ఇప్పటి వరకు ఎంతో మంది ముద్దుగుమ్మలు తెలుగు సినిమాల్లో అడుగు పెట్టారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా కొనసాగుతున్న హీరోయిన్ రష్మిక మందన్న కన్నడ బ్యూటీ అనే విషయం తెల్సిందే. రష్మిక మందన్న మాత్రమే కాకుండా టాలీవుడ్‌లో ఇంకా ఎంతో మంది బెంగళూరు ముద్దుగుమ్మలు ఉన్నారు. తాజాగా కర్ణాటక నుంచి సప్తమి గౌడ కూడా టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. కాంతర సినిమాతో ఈ అమ్మడికి తెలుగులో ఇప్పటికే గుర్తింపు లభించింది. కాంతార సినిమాతో వచ్చిన పాపులారిటీ కారణంగా తెలుగులో పలు సినిమాల్లో నటించే అవకాశాలు దక్కాయి. కానీ ఈమె మాత్రం ఆచితూచి సినిమాలు చేస్తూ వచ్చింది. కాంతార సినిమాలో కనిపించిన పాత్ర తరహాలోనే ఆఫర్లు వచ్చాయట. ఎక్కువ శాతం పల్లెటూరు నేపథ్యంలో అమ్మాయిగా, ముక్కు పుడక పెట్టుకుని, లంగా ఓణి ధరించే పాత్రలు రావడంతో వాటిని తిరస్కరించినట్లు చెప్పుకొచ్చింది. కాంతార సినిమా తర్వాత తనకు వచ్చిన ఆఫర్లన్నింటిని చేసి ఉంటే ఇప్పటికే తన సినిమాల సంఖ్య భారీగా పెరిగి ఉండేదని చెప్పుకొచ్చింది. ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్నట్లు చెప్పుకొచ్చిన సప్తమి గౌడ ఇటీవలే నితిన్‌తో కలిసి నటించిన తమ్ముడు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఎలాంటి సినిమాల్లో నటించొద్దని అనుకుందో, ఎలాంటి పాత్రలు చేయకూడదని అనుకుందో అదే తరహా పాత్రలో తమ్ముడు సినిమాలో ఈ అమ్మడు కనిపించింది. మోడ్రన్ లుక్‌లో కనిపించాలని ఆశ పడుతున్న సప్తమి గౌడకు ఎక్కువ శాతం పల్లె నేపథ్యం ఉన్న పాత్రలు వస్తున్నాయి. తాను కోరుకుంటున్న పాత్ర కాకుండా మరో పాత్రను ఆఫర్ చేసినా కూడా ఎలా తమ్ముడు సినిమాకు సప్తమి గౌడ ఓకే చెప్పింది అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న పాత్రలను చేయాలని ఆశ పడుతున్న సప్తమి గౌడ ఎలా ఈ పాత్రకు కమిట్ అయిందని చాలా మంది ప్రశ్నిస్తున్నారు. కాంతార సినిమా విడుదలైన వెంటనే ఈ సినిమాకు ఒప్పుకుందా అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. తమ్ముడు సినిమా దాదాపుగా రెండేళ్ల పాటు మేకింగ్ జరుపుకుంది. కొన్ని కారణాల వల్ల సినిమా నిరాశ పరిచింది.


# సూపర్ స్టార్ ను ఏడిపించిన బుక్



సూపర్ స్టార్ రజినీకాంత్. ఆయన స్క్రీన్ పై కనిపిస్తే చాలు చూద్దామనుకునే అభిమానులు ఎంతో మంది ఉన్నారు. తన స్టైల్, స్వాగ్ తో తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను అందుకున్న రజనీకాంత్ ఏం చేసినా స్పెషల్ గానే ఉంటుంది. స్క్రీన్ పై ఆయన తన స్టైల్ లో అలా నడుచుకుంటూ వస్తున్నప్పుడు ఆడియన్స్ నుంచి వచ్చే రెస్పాన్స్ చూస్తే ఆయన క్రేజ్ ఏంటనేది అర్థమవుతుంది. ఏడు పదుల వయసులో కూడా రజినీకాంత్ వరుస పెట్టి సినిమాలు చేస్తూ ఆడియన్స్ ను అలరిస్తూ వస్తున్నారు. జైలర్ సినిమా తర్వాత సూపర్ ఫామ్ లోకి వచ్చిన రజినీ ఇప్పుడు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతున్నారు. ఆగస్ట్ 14న కూలీ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.కాగా రజినీకాంత్ రీసెంట్ గా ఓ ఈవెంట్ కు హాజరయ్యారు. వెంకటేషన్ రాసిన గొప్ప నవల వేల్పారికి మంచి రెస్పాన్స్ వస్తున్న నేపథ్యంలో ఓ కార్యక్రమాన్ని నిర్వహించగా దానికి రజినీకాంత్ చీఫ్ గెస్టుగా హాజరై అసలు ఇలాంటి కార్యక్రమానికి 75 ఏళ్ల ఏజ్ లో కూలింగ్ గ్లాసెస్ పెట్టుకుని స్లో మోషన్ లో నడవడం తప్ప బుక్స్ గురించి పెద్దగా తెలియని తనను ఎందుకు పిలిచారా అని షాకయ్యానని అన్నారు. రీసెంట్ గా ఓ ఈవెంట్ లో తాను మాట్లాడిన మాటలు హాట్ టాపిక్ అయిందని, అందుకే ఈసారి ఎంతో ఆచితూచి మాట్లాడతానని పేర్కొన్నారు. ఏం మాట్లాడాలనేది విజ్ఞానం నేర్పితే ఎలా చెప్పాలనేది టాలెంట్ చెప్తుందని, అది ఎంత చెప్పాలనేది స్టేజ్ డిసైడ్ చేస్తుందని, కానీ ఏం చెప్పకూడదనే విషయాన్ని మాత్రం మన అనుభవాలు నేర్పుతాయని రజినీ చెప్పారు. అయినా ఇలాంటి ఈవెంట్లకు కమల్ హాసన్ లేదా శివ కుమార్ అయితే సరిగ్గా సరిపోతారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. తనకు బుక్స్ చదవాలనే ఇంట్రెస్ట్ రామకృష్ణ ఆశ్రమం వల్ల వచ్చిందని, ఇప్పటివరకు ఎన్నో గొప్ప పుస్తకాలను చదివానని చెప్పిన ఆయన కొందరు రచయితల్ని గుర్తు చేసుకున్నారు. జయకంధన్ రచనలు తననెంతో ప్రభావింత చేశాయని చెప్పిన సూపర్ స్టార్ ఆయన రాసిన ఓ పుస్తకం చదివి కన్నీళ్లు పెట్టుకున్నట్టు వెల్లడించారు.తన స్నేహితుల సూచన మేరకు తాను వేల్పారి బుక్ చదవడం మొదలుపెట్టి పావు వంతు పూర్తి చేశానని, మిగిలిన పుస్తకం సినిమా నుంచి రిటైర్ అయ్యాక పూర్తి చేయాలనుకుంటున్నట్టు తెలిపారు. అయితే వేల్పారి బుక్ ఆధారంగా తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ ఓ సినిమా తీయనున్న విషయాన్ని ఇప్పటికే పలుమార్లు చెప్పగా, ఈ బుక్ ఆధారంగా శంకర్ తీయబోచే ఆ సినిమా కోసం తానెంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు రజినీ తెలిపారు.

# పెద్ది నుంచి గౌర్నాయుడు లుక్ విడుదల

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో, గ్రామీణ క్రీడల నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రాన్ని.. వెంకట సతీష్ కిలారు నిర్మించగా, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. కాగా ఈ మూవీలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలో కనిపించనున్నారు. విజువల్ పరంగా సినిమాకి ప్రత్యేకంగా నిలిచేలా ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, సంగీతానికి ఎ.ఆర్. రెహమాన్ అందిస్తున్నారు. ఇక రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026 మార్చి 27న ఈ చిత్రాన్ని విడుదల చేయాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్, ఫస్ట్ లుక్స్‌తో సినిమాపై అంచనాలు కూడా భాగా పెరిగిపోయ్యాయి. అయితే తాజాగా చిత్రబృదం నేడు సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా, ఈ మూవీలో ఆయన పాత్రకు సంబంధించిన పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్‌ను 'పెద్ది' చిత్ర బృందం విడుదల చేసింది. ఈ సందర్భంగా విడుదలైన శివరాజ్ కుమార్ ఫస్ట్ లుక్ సినిమాలోని అతని పాత్ర ఎంత బలమైనదో చూపించింది. మందపాటి హ్యాండిల్ బార్ మీసం, గంభీరమైన చూపుతో.. శివరాజ్ కుమార్ లుక్ అదిరిపోయింది. కాగా ఈ మూవీలో ఆయన 'గౌర్నాయుడు' పాత్రలో కనిపించనున్నారు.




# అవతార్ లాంటి టెక్నాలజీ ప్రవేశ పెడతా : శంకర్



ప్రస్తుతం తన మార్క్ సినిమా కోసం ఎదురుచూస్తున్నారు డైరెక్టర్ శంకర్. ఇటీవల ఆయన తెరకెక్కించిన రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయాయి. ఇందులో గేమ్ ఛేంజర్ లాంటి సినిమాలు ఉండడంతో విమర్శలు ఎదుర్కొన్నారు. ఇప్పుడాయన తన తదుపరి ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. దాని వివరాలు పంచుకున్నారు. అది భారతదేశం గర్వించే సినిమా అవుతుందన్నారు. తాజాగా జరిగిన ఓ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. లక్ష కాపీలు అమ్ముడైన 'వేల్పారి' అనే నవల గురించి మాట్లాడారు. దీని ఆధారంగా ఆయన తన కలల ప్రాజెక్ట్‌ను తెరకెక్కించనున్నట్లు– తెలిపారు. ఒకప్పుడు నా డ్రీమ్ ప్రాజెక్ట్ 'రోబో'. ఇప్పుడు 'వేల్పారి'. భారీ బడ్జెట్‌తో ఇది రానుంది. ఇప్పటివరకూ చేసిన అతిపెద్ద చిత్రాల్లో ఇది ఒకటి అవుతుంది. దీనికి భారీ స్థాయిలో కాస్ట్యూమ్స్, ఆర్ట్ డిజైన్స్, టెక్నాలజీ అవసరం ఉంది. 'గేమ్ ఆఫ్ థ్రోన్స్', 'అవతార్' వంటి చిత్రాలకు ఉపయోగించిన సాంకేతికను పరిచయం చేయనున్నాను. ప్రపంచమంతా దీన్ని గుర్తిస్తుంది. త్వరలోనే నా కల నిజం కావాలని కోరుకుంటున్నాను' అని శంకర్ తెలిపారు. భారీ అంచనాల నడుమ శంకర్– కమల్‌హాసన్ కాంబోలో తెరకెక్కిన 'ఇండియన్ 2' నిరాశను మిగిల్చింది. దాని తర్వాత రామ్‌చరణ్ హీరోగా 'గేమ్ ఛేంజర్'ను రూపొందించారు. ఈ ఏడాది సంక్రాంతికి వచ్చిన ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో విజయాన్ని సొంతం చేసుకోలేదు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656